




# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

సంపుటి: 4 సంచిక: 134, పేజీలు - 08

శనివారం, సెప్టెంబర్ 14, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati







హైదరాబాద్ సహా 4 జిల్లాలకు

## 'హైరిస్క్ అలర్ట్'

- డెంగ్యూ, చికున్ గున్యా కేసులు పెరిగే ప్రమాదం
- ఆయా జిల్లాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిక




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** అసలే వర్షాకాలం అందులోనూ మొన్నటివరకు భారీ వర్షాలతో వరదలు ముంచెత్తాయి. దీంతో ఒక్కసారిగా సీజనల్ వ్యాధులు, వైరల్ ఫీవర్లు ఆవరిస్తున్నాయి. ఇప్పటికే తెలంగాణ వ్యాప్తంగా వైరల్ ఫీవర్లు, సీజనల్ వ్యాధులతో ఆస్పత్రులు నిండిపోతున్నాయి. ఈ క్రమంలోనే డెంగ్యూ, చికున్ గున్యా కేసులు కూడా రోజురోజుకు పెరిగిపోతుండటం ప్రజల్లో భయాందోళనలకు కారణమవుతోంది. ఈ నేపథ్యంలోనే తెలంగాణ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్ (టీఎస్హెచ్ఏ) కీలక వ్యాఖ్యలు చేసింది. హైదరాబాద్‌తో పాటు వరంగల్,

7లో..

## తెరపైకి మళ్లీ తెలంగాణ, ఆంధ్రా సెంటిమెంట్

- ఊహించని మలుపు దిశగా తెలంగాణ రాజకీయాలు
- కౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీల వివాదం కీలక మలుపు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో రాజకీయం ఒక్కసారిగా మారిపోయింది. మొన్నటివరకు భారీ వర్షాలతో వరదలు బీభత్సం సృష్టిస్తే ఇప్పుడు నేతల మధ్య సవాళ్ల పర్వం రాజకీయాల్లో అగ్గి రాజేసింది. అయితే ఈసారి రాజకీయం ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల దగ్గర మొదలై వయా పీఏసీ ఛైర్మన్ పదవి నుంచి పాడి కౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీల మధ్య సవాళ్ల పర్వం మీదుగా ఇండ్లపై దాడులు, నేత అరెస్టులను దాటుకుని తెలంగాణ, ఆంధ్రా సెంటిమెంట్ దగ్గరికొచ్చి ఆగిపోయింది. దీంతో తెలంగాణలో మరోసారి ప్రాంతీయత అంశం తెరపైకి వచ్చింది. ఈ అంశం ఇప్పుడు వివాదంగా మారి మరెన్ని విభేదాలు సృష్టిస్తుందన్నది సర్వత్రా ఉత్కంఠగా మారింది. అయితే అసలు ఇది ఎలా మొదలైందంటే తెలంగాణ శాసనసభ ఇటీవల పీఏసీ ఛైర్మన్ బాధ్యతలను శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి అప్పగించటం ఇప్పుడు సంచలనంగా మారింది. సాధారణంగా అయితే పీఏసీ ఛైర్మన్ పదవి ప్రతిపక్ష నేతలకు ఇస్తుండగా ఈసారి మాత్రం కాంగ్రెస్ కండువా కప్పుకున్న అరికెపూడి గాంధీకి ఇవ్వటం వివాదానికి తెరతీసింది. దీంతో ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలు అధికార పక్షంపై మరోసారి ఘాటు విమర్శలు చేయటం మొదలుపెట్టారు.

ఇందులో భాగంగానే కాంగ్రెస్ కండువా కప్పుడున్న గాంధీకి ఎలా పీఏసీ బాధ్యలు అప్పజెప్పారని ప్రశ్నించారు. కాగా తాను ఇంకా ప్రతిపక్షంలోనే ఉన్నానని, రేవంత్ రెడ్డి తనకు కప్పింది కాంగ్రెస్ కండువా కాదని దేవాలయాల్లో కప్పే కండువానే అని తనపై విమర్శలు చేసే సీనియర్ నేతలకు అది కనిపించకపోయి ఉండొచ్చంటూ కొంచెం వెటకారంగానే అరికెపూడి గాంధీ డిఫెన్స్ చేసుకునే ప్రయత్నం చేశారు. గాంధీ ఇప్పటికీ బీఆర్ఎస్ ఎమ్మెల్యేనే అయితే తాను ఆయన ఇంటికి వెళ్లి గులాబీ కండువా కప్పుతానని ఆయన ఇంటిపై పార్టీ జెండా ఎగరేస్తానంటూ హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సవాల్ విసిరారు. అందుకు సెప్టెంబర్ 12వ తేదీ ఉదయం 11 గంటలకు ముహూర్తం కూడా పెట్టారు. పాడి కౌశిక్ రెడ్డి సవాల్ స్వీకరించిన అరికెపూడి గాంధీ 11 గంటలకు తన ఇంటికి రావాలని రాకపోతే తానే కౌశిక్ రెడ్డి ఇంటికి వస్తానంటూ ప్రతిసవాల్ విసిరారు. నువ్వో నేనో చూసుకుందామంటూ ఛాలెంజ్ కూడా చేశారు. అయితే అప్పటికే పోలీసులు కౌశిక్ రెడ్డిని హౌస్ అరెస్ట్ చేయటంతో కౌశిక్ రెడ్డి వెళ్లలేకపోయాడు. కానీ అక్కడే ప్రెస్ మీట్ పెట్టిన కౌశిక్ రెడ్డి తాను అచ్చమైన తెలంగాణ పౌరున్నని ఎక్కడి నుంచో బతుకొచ్చిన వాళ్లు బెదిరిస్తే భయపడే వ్యక్తిని కాదంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. దీంతో ఒక్కసారిగా పరిణామాలు మారిపోయాయి.

కౌశిక్ రెడ్డి ఇంటికి అరికెపూడి గాంధీ పెద్ద ఎత్తున అనుచరులతో వచ్చారు. పోలీసులు గాంధీని అడ్డుకోగా ఆయన అక్కడే బైఠాయించారు. ఇక ఎంతగా అడ్డుకున్నప్పటికీ కొందరు అనుచరులు మాత్రం గేట్లు తోసుకుంటూ ఇంట్లోకి ప్రవేశించారు. అంతేకాకుండా గుడ్లు, టమాటాలు, రాళ్లతో కౌశిక్ నివాసంపై

7లో..

## నా బలం 100 రెట్లు పెరిగింది

- తీహార్ జైలు నుంచి బయటకు వచ్చిన కేజ్రీవాల్



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఎట్టకేలకు సుప్రీంకోర్టు నుంచి బెయిల్ పొంది జైలు నుంచి బయటకు వచ్చారు. మనీష్ సిసోడియా, సంజయ్ సింగ్ సహా ఆమ్ ఆద్మీ పార్టీ పెద్ద నాయకులు ఆయనకు స్వాగతం పలికారు. జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత ఆప్ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ తాను నిజాయితీపరుడనని అందుకే దేవుడు తనకు మద్దతు ఇచ్చాడని అన్నారు. జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత నా బలం 100 రెట్లు పెరిగిందన్నారు.

### - దేవుడు నా వెంటే ఉన్నాడు : కేజ్రీవాల్

అరవింద్ కేజ్రీవాల్ మాట్లాడుతూ " మిత్రులారా, నా జీవితం దేశానికే అంకితం. నా జీవితంలోని ప్రతి క్షణం, ప్రతి రక్తపు చుక్క దేశం కోసం త్యాగం చేస్తాను. జీవితంలో చాలా కష్టపడ్డాను. భారీ పోరాటాలు చేశాను. జీవితంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కానీ దేవుడు నన్ను

7లో..

నిబంధనలు లేకుండా

## సాయం చేయండి

- కేంద్రానికి రేవంత్ విజ్ఞప్తి

- వరదలతో రూ.10,320 కోట్ల నష్టం వాటిల్లిందన్న ముఖ్యమంత్రి
- ఖమ్మం పట్టణానికి మున్నేరు వాగు ముప్పు నివారణకు రిటైనింగ్ వాల్ నిర్మించాలన్న సీఎం
- కేంద్ర అధికారుల బృందానికి విజ్ఞప్తి చేసిన రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో వరదల వల్ల తీవ్ర నష్టం సంభవించిన దృష్ట్యా ఎలాంటి నిబంధనలు లేకుండా తక్షణ సాయం విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర బృందాన్ని కోరారు. రాష్ట్రంలో వరద నష్టాన్ని అంచనా వేసేందుకు వచ్చిన కేంద్ర బృందంతో ఆయన సచివాలయంలో శుక్రవారం భేటీ అయ్యారు. వరదల నివారణకు శాశ్వత చర్యలు తీసుకోవాలని కోరారు. వరదల నివారణకు శాశ్వత నిధి ఏర్పాటు చేయాలన్నారు. శాశ్వత పరిష్కారానికి కార్యాచరణ ఉండాలని వరద నష్టాన్ని కేంద్ర బృందం దృష్టికి తీసుకెళ్లారు. మున్నేరు వాగుకు

7లో..

హైడ్రా తీరుపై

## హైకోర్టు అసంతృప్తి

- హైడ్రాను రద్దు చేయాలంటూ హైకోర్టులో పిటిషన్
- రేవంత్ రెడ్డి సర్కారుకు హైకోర్టు కీలక ఆదేశాలు
- తదుపరి విచారణ రెండు వారాలకు వాయిదా




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ లో అక్రమ నిర్మాణాలను కూలుస్తూ సంచలనం రేపుతున్న హైడ్రా ను రద్దు చేయాలని కోరుతూ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. హైడ్రాకు ఉన్న అధికారాలను సవాలు చేస్తూ లక్ష్మి అనే మహిళ ఈ పిటిషన్ వేశారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.లక్ష్మణ్ ధర్మాసనం విచారణ చేపట్టింది. దీనిపై శుక్రవారం హైకోర్టులో విచారణ కూడా జరిగింది. పిటిషన్ లో జీవో 99ను పిటిషనర్ సవాలు చేశారు.

7లో..

## వరదల్లో నష్టపోయిన ప్రతి ఒక్కరికి సాయం

- వివరాల సేకరణ ప్రక్రియపై చంద్రబాబు రివ్యూ



**అమరావతి (ప్రశ్న న్యూస్)** భారీ వర్షాలు, వరదల కారణంగా తీవ్రంగా నష్టపోయిన ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధం అవుతోంది. ఇప్పటికే మొదలైన నష్టం వివరాల సేకరణ ప్రక్రియపై సీఎం చంద్రబాబు రివ్యూ చేశారు. సచివాలయంలో మంత్రులు, అధికారులతో సమీక్ష చేసిన ముఖ్యమంత్రి ప్రతి బాధితుడికి ప్రభుత్వం సాయం అందేలా చూడాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఎన్యుమరేషన్ పక్కాగా జరగాలని నష్టపోయిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సాయం చేరాలని అన్నారు. సహాయ చర్యలపై ప్రజలు సంతృప్తితో ఉన్నారని.. పరిహారం విషయంలో శాస్త్రీయంగా ఆలోచన చేసి జాబితా రూపొందించాలని సీఎం అన్నారు. నష్టం అంచనాలు పూర్తి చేస్తే 17వ తేదీ బాధితులకు సాయం అందిద్దామని సీఎం పేర్కొన్నారు. ఎన్యుమరేషన్ జరుపుతున్న విధానాన్ని, వివరాలను ముఖ్యమంత్రి కి అధికారులు వివరించారు. ఇల్లు పూర్తిగా మునిగి ఆస్తినష్టం జరిగిన వారితో పాటు.. మొదటి ఫ్లోర్ లో ఉన్నవారికి సైతం సాయం ప్రకటించాలని ప్రభుత్వం యోచిస్తోంది. వరద కారణంగా ఇంట్లో వస్తువులు అన్నీ పాడైపోయిన మొదటి అంతస్తువారికి ఒక మొత్తం, రెండో ఫ్లోర్ నుంచి ఆ పైన ఉన్నవాళ్లకి కొంత మొత్తం ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. అలాగే దెబ్బతిన్న ద్విచక్రవాహనాలకు కూడా పరిహారం ఇచ్చే ఆలోచన చేస్తున్నారు. పూర్తిగా ఇల్లు దెబ్బతిన్న వారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొత్త ఇల్లు నిర్మించి ఇవ్వనున్నారు. ఎన్యుమరేషన్ ప్రక్రియ పూర్తి అయిన తరువాత ఆర్థిక సాయం పై ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోనుంది. వరదల కారణంగా రూ. 2,13,456 ఇళ్లు నీటమునిగినట్లు ప్రభుత్వం అంచానా వేస్తోంది. ఇందులో ఇప్పటి వరకూ 84,505 ఇళ్లలో నష్టం అంచనా లెక్కలు పూర్తి అయ్యాయి. వేలాది ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోలు డ్యామేజ్ అయ్యాయి. 2,14,698 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయి. వీటికి కూడా పరిహారం

7లో..

అరెకపూడి గాంధీకి బందోబస్తు ఇచ్చి

## మాపై దాడులు చేయించారు

- తెలంగాణలో ఎమర్జెన్సీ పాలనా నడుస్తోంది



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా దెబ్బ తినడానికి సీఎం రేవంత్ రెడ్డి కారణం అని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. శాంతి భద్రతలు అదుపు తప్పడానికి చేసిందంతా చేసి ఇపుడు హైదరాబాద్, తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ గురించి రేవంత్ రెడ్డి మాట్లాడటం సిగ్గుచేటు అని అన్నారు. ఎమ్మెల్యే గాంధీకి బందోబస్తు ఇచ్చి దాడులు చేయించింది ఎవరు? రేవంత్ రెడ్డి, డీజీపీ కాదా? అని ప్రశ్నించారు. కోకాపేటలోని తన నివాసంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడారు. "పోలీసులను అడ్డంపెట్టుకొని మా ఎమ్మెల్యే పై దాడి చేసినపుడు రేవంత్ కు, డీజీపీకి లా అండ్ ఆర్డర్ గుర్తు రాలేదా? మీరు ఎందుకు నిన్న చర్యలు తీసుకోలేదు డీజీపీ గారు. గాంధీ చేసిన దాడి కాదు, రేవంత్ రెడ్డి చేసిన దాడి. మమ్మల్ని ఈరోజు హౌజ్ అరెస్ట్ చేశారు, నిన్న గాంధీని ఎందుకు హౌజ్ అరెస్టు చేయలేదు. నిన్నటి దాడికి కారణం సీఎం, డీజీపీ దే. చెయ్యాల్సింది చేసి

7లో..

## ఏలేరుకి వరద చంద్రబాబు వల్లనే

- ఆ ప్రచారాలకు చంద్రబాబు తమ్ముడి వరుస

- పిఠాపురం నియోజకవర్గంలో జగన్ పర్యటన
- కూటమి ప్రభుత్వంపై వ్యంగ్యం
- తల్లికి వందనం, మహాలక్ష్మి పథకాల నేపథ్యంలో సెటైర్లు



**పిఠాపురం (ప్రశ్న న్యూస్)** పిఠాపురం నియోజకవర్గంలోని ఏలేరు రిజర్వాయర్ రైతులను ముంచేసిందని ఇది చంద్రబాబు ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే జరిగిందని వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి ఆరోపించారు. పిఠాపురం నియోజకవర్గంలో వైసీపీ అధినేత జగన్ పర్యటన సందర్భంగా ఏలేరు వరదలకు కారణమైన వారిని నిందించారు. చంద్రబాబు నిర్లక్ష్యంతో విజయవాడకు ఎలాగైతే వరదలు వచ్చాయో అదేలాగా ఏలేరు రిజర్వాయర్ రైతులను ముంచేసిందని జగన్ అన్నారు. పిఠాపురం నియోజకవర్గ పరిధిలోని రమణక్కపేటలో జగన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఏలేరు

7లో..

## ట్రాఫిక్ వాలంటీర్లుగా ట్రాన్స్‌జెండర్లు

- సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

- సీఎం రేవంత్ రెడ్డి సంచలన నిర్ణయం
- ట్రాన్స్ జెండర్లకు ఉపాధి కల్పించేలా చర్యలు
- ట్రాఫిక్ నియంత్రణకు ఉపయోగించుకోవాలని ఆలోచన




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** సంచలన నిర్ణయాలకు కేరాఫ్‌గా నిలుస్తున్నారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి. అధికారం చేపట్టిన రోజు నుంచి ఇప్పటివరకు ప్రతి విషయంలో కీలక నిర్ణయాలు తీసుకుంటూ పాలనలో తన మార్క్ చూపిస్తున్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఈ క్రమంలోనే మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఎలాంటి ఉపాధి అవకాశాలు దొరక్క

7లో..

## నిమజ్జనానికి నిబంధనలు తప్పనిసరి

- హైదరాబాద్ పోలీసుల కీలక ప్రకటన



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) గణేష్ నిమజ్జనం కోసం భాగ్యనగరం సిద్ధమవుతోంది. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. హైదరాబాద్ సిటీ పరిధిలో 15 వేలు, ఇతర జిల్లాల నుంచి మరో 3 వేల మంది సిబ్బంది పాల్గొంటున్నారని చెప్పారు. మండపం నిర్వాహకులు నిబంధనల మేరకు పోలీసులకు సహకరిస్తున్నారని వెల్లడించారు. హైకోర్టు ఆదేశాల మేరకు ట్యాంక్ బండ్‌పై నిమజ్జనం లేదని అన్నారు. ఎన్టీఆర్ మార్గ్, నెక్లెస్ రోడ్డులో నిమజ్జనం ఏర్పాట్లు జరుగుతున్నాయని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మరో 8 వేల మంది సిబ్బంది నిమజ్జనం బందోబస్తులో పాల్గొంటారని

7లో..

# గణేష్ నిమజ్జనానికి తరలిరండి



బడంగ్ పేట్ (ప్రశ్న న్యూస్) వినాయక నవరాత్రులో భాగంగా బడంగ్ పేట్ మున్సిఫల్ కార్పోరేషన పరిధిలోని దేవతలగుట్టపై ప్రతిష్టించి ఏడు రోజుల పాటు అత్యంత ఘనంగా పూజలందుకున్న గణనాథునికి నేడు (శనివారం) ఉదయం11:00 గంటలకు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం



దేవతలగుట్టపై ప్రకృతి సిద్ధముగా ఏర్పడిన నీటి కొలనులో నిమర్జన కార్యక్రమం నిర్వహించటం జరుగుతున్నదని స్వయంభూ హనుమాన్ దేవస్థానం ధర్మకర్త మందాడి శివారెడ్డి తెలిపారు. వినాయక చవితి నుండి నేటి వరకు వినాయక పూజలలో పాల్గొని వినాయక నవరాత్రుల కార్యక్రమాన్ని దిగ్విజయం చేసిన భక్తులందరికి ధన్యవాధలు తెలుపుచు నేడు జరగబోయే గణేష్ నిమ్మజ్జన కార్యక్రమంలో భక్తులు ఆధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాధాలు స్వీకరించి స్వామి కృపకు పాత్రులవ్వాలని కోరారు.

# ఘనంగా బోజ్జ గణపయ్య పూజలు





సుల్తాన్ బజార్ (ప్రశ్న న్యూస్) గణేష్ నవరాత్రుల్లో భాగంగా ప్రత్యేక మండపాలలో కొలవైన వినాయకుడు భక్తుల పూజలందుకుంటున్నాడు. సుల్తాన్ బజార్ పరిధిలోని కృపారాంబాగ్ లో వీనస్ అసోసియేషన్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపంలో కొలువైన వినాయకునికి ఘనంగా పూజాధికాలను నిర్వహిస్తున్నట్లు శాంత్ కుమార్ తెలిపారు. గత 48 సంవత్సరాలుగా వీనస్ అసోసియేషన్ ఆద్వర్యంలో గనేష్ నవరాత్రులను నిర్వహిస్తున్నామని తెలిపారు. మరో రెండు సంవత్సరాలలో రానున్న గోల్డన్ జూబ్లీ సంబరాల నిర్వాహణపై నేడు మండపం వద్ద నిర్వహిచాలని ఉత్సవ కమిటీ సభ్యుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, రానున్న గోల్డన్ జూబ్లీ సంబరాలను ఘనంగా భారీ ఎత్తున నిర్వహించాలని ముక్తకంఠంగా ఆమోదించినట్లు శాంత్ కుమార్ తెలిపారు. ఈ రోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలలో మురళి (లడ్డు) కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాధాలను అందచేసినట్టు తెలిపారు. ఈ పూజ కార్యక్రమాలలో బి.ప్రభాకర్, సంజయ్, కులకర్ణి, మనోజ్, వివి, చిద్విలాస్, శివ, రాజేష్, రమణి, శేషగిరి, శర్మాజీ, సూర్య తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి టౌన్షిప్ లో వినాయకుని ప్రత్యేక పూజలు




కాప్రా (ప్రశ్న న్యూస్) దమ్మాయిగూడ పద్మశాలి టౌన్షిప్ లో నిర్మాణంలో ఉన్న భక్త మార్కండేయ దేవస్థానంలో వినాయక నవరాత్రుల భాగంగా ఏడవ రోజు మహిళలు కుంకుమార్చన పాల్గొన్నారు. ప్రోగ్రాంలో ఉత్సావ కమిటీ సభ్యులు వేముల కృష్ణ నేత నారా జనార్ధన్ రవీందర్ గుండేటి అరవింద్ ద్వీప చక్రపాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా సుధాకర్ ప్రసాదము నైవేద్యంగా పంపినందుకు ఉత్సవ కమిటీ తరఫున ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

# వేణుస్వామిపై కేసు నమోదు

వివాదాస్పద జ్యోతిష్కుడు వేణుస్వామికి చిక్కులు వచ్చి పడ్డాయి. ఆయనపైకేసు నమోదు చేయాలని జూబ్లీహిల్స్ పోలీసులకు 17వ మెట్రో పాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ప్రజలను జాతకాల పేరుతో వేణుస్వామి మోసం చేస్తున్నారని ప్రధాని ఫోటోను మార్ఫింగ్ చేసి తప్పుదోవ పట్టించారని ఓ ప్రముఖ టీవీ చానల్ లో పని చేసే జర్నలిస్టు మూర్తి ఈ పిటిషన్ దాఖుల చేశారు. వేణుస్వామి చేస్తున్న మోసాలను వెలుగులోకి తెచ్చిన తనపై కుట్ర పన్నారని ..తనకు హాని తలపెట్టాలని చూస్తున్నాడని పిటిషన్ లో పేర్కొన్నారు. మూర్తి వాదనలతో ఏకీభవించిన కోర్టు వేణుస్వామిపై కేసు నమోదు చేసి విచారణ జరపాలని జూబ్లీహిల్స్ పోలీసులను ఆదేశించింది.ఇటీవల తెలుగు సినీ హీరో నాగ చైతన్య, హీరోయిన్ శోభిత ధూళిపాళ్ల ఎంగేజ్ మెంట్ చేసుకున్నారు. ఆ తర్వాత వేణు స్వామి వారి జాతకం అంటూ వీడియో రిలీజ్ చేశారు. పెళ్లి చేసుకున్నా విడిపోతారని ఆయన జాతకం చెప్పారు. వేణు స్వామి తీరుపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఆయన జాతకం ఎలా ఉందో.. ఆయనకు తెలుసా అని ప్రశ్నించడం ప్రారంభించారు. ఈ క్రమంలో ఆయన గతంలో జాతకాల పేరుతో అనేక మందిని మోసం చేశారని.. నగ్నపూజలు చేయించారని కొన్ని ఆధారాలతో ప్ర ముఖ టీవీ చానల్లో జర్నలిస్టు మూర్తి బయట పెట్టారు. అయితే తనను బెదిరించి తన వద్ద డబ్బులు వసూలు చేయడానికే ఈ కథనాలు వేస్తున్నారని.. తనను మూర్తి ఐదు కోట్లు అడిగారని వేణు స్వామితో పాటు ఆయన భార్య ఆరోపణలు చేశారు. ఆ సందర్భంగా ఓ ఆడియో టేపును వినిపించారు. అయితే ఇదంతా మూర్తి తనపై చేస్తున్న కుట్రగా భావించి అప్పట్నుంచి వేణు స్వామికి సంబంధించిన అనేక అంశాలు బహిర్గతం చేశారు. వారు బయట పెట్టినఆడియో టేప్ లో మాట్లాడుకున్న ?వారు కూడా వేణు స్వామి సన్నిహితులేనని ఫోటోలుబయట పెట్టారు. వేణు స్వామికి ఉన్న కోట్లాది ఆస్తులు ఓ యూపీకి చెందిన గ్యాంగ్ స్టర్ రాజకీయ నాయుకుడి బినామీ అని ఆరోపించారు. ఇలా వరసుగా ఆరోపణలు చేస్తూనే వస్తున్నారు. ఈ క్రమంలో తనపై తప్పుడు ఆరోపణలు చేశారని పోలీసులకూ పిర్యాదు చేశారు. వారు కేసు నమోదు చేయకపోవడంతో కోర్టునూ ఆశ్రయించారు. కోర్టు ద్వారా వేణు స్వామిపై కేసు నమోదు చేయిస్తున్నారు. ఆయన చేసిన మోసాలన్నింటికీ ఆధారాలను పోలీసులకు సమర్పించి జైలుకు పంపిస్తానని మూర్తి సవాల్ చేస్తున్నారు. తనపై చేసిన ఆరోపణల్ని నిరూపించాలని వేణు దంపతులను మూర్తి డిమాండ్ చేస్తున్నారు.

# తెలంగాణలో భారీగా పెరిగిన విడాకులు

- దేశంలో గణనీయంగా పెరిగిపోతున్న విడాకుల సంఖ్య
- అత్యధిక డివోర్స్ రేట్ ఉన్న ఏడు రాష్ట్రాల జాబితా విడుదల
- జాబితాలో తెలంగాణ కూడా ఉండటం గమనార్హం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రస్తుత కాలంలో పెళ్లంటే చాలు మూతి ముప్పై వంకర్లు తిప్పేస్తున్నారు యువత. అందరూ అలాగే ఉన్నారని కాదండోయ్ చాలా వరకు యువత పెళ్లిపై ఆసక్తి చూపించట్లేదు. పోనీ పెద్దలు బలవంతం చేసో బెదిరించో బతిమాలో అమ్మాయికీ, అబ్బాయికీ ముడి వేస్తే అది కాస్త మూన్నాళ్లకే విప్పేసుకుంటున్నారు చాలా మంది. అలాగని ప్రాణానికి ప్రాణంగా ప్రేమించి నువ్వులేక నేనులేను, నువ్వే కావాలి, నువ్వే నా ప్రాణం అంటూ చేతితో చెయ్యేసి బాసలు చేసుకున్న జంటలేమైన చివరి వరకు కలిసే ఉంటున్నాయా అంటే అదీ లేదు. ఏదో ఓ కారణం దొరికించుకుని ఆ బంధాన్ని వదిలించుకుంటూనే ఉన్నారు. పెళ్లి ఘనంగా వెయ్యి మందిని పిలిచి చేసినప్పటికీ ఇలాంటి ముచ్చట మాత్రం ఎవ్వరికీ తెలియకుండా సైలెంట్‌గా కానిచ్చేస్తున్నారు సామాన్యులు. కానీ సెలెబ్రిటీలు మాత్రం బహిరంగంగానే తాము విడిపోతున్నామంటూ ప్రకటించేస్తున్నారు. నాగచైతన్య- సమంత, నిహారిక కొణిదెల- చైతన్య లాంటి సెలెబ్రిటీ జంటలు బహిరంగంగానే తమ విడాకుల విషయాన్ని ప్రకటించగా సామాన్యులు మాత్రం గుట్టు చప్పుడు కాకుండా ఎవరిదారి వాళు చూసుకుంటున్నారు. అయితే ఇలా దంపతులు విడాకులు తీసుకునేందుకు కారణాలేమైనప్పటికీ తెలంగాణలో మాత్రం డివోర్స్ రేట్ మాత్రం గణనీయంగా పెరిగిపోయినట్టుగా రిపోర్టులు వెల్లడిస్తున్నాయి. తాజాగా ఓ సంస్థ దేశంలో అత్యధిక విడాకులు తీసుకుంటున్న ఏడు రాష్ట్రాల జాబితాను వెల్లడించింది.

ఆ రిపోర్టు ప్రకారం విడాకుల సంఖ్యలో తెలంగాణ దేశంలో 6వ స్థానంలో నిలిచింది. ప్రస్తుతం తెలంగాణలో సుమారు 6.7 శాతంగా డివోర్స్ రేట్ ఉందని రిపోర్టు వెల్లడించింది.

ఇక దేశంలోనే అత్యధికంగా 18.7 శాతం విడాకుల రేటుతో మహారాష్ట్ర అగ్రస్థానంలో నిలవటం గమనార్హం. కాగా 11.7 శాతంతో కర్ణాటక రెండో స్థానంలో నిలిచింది. ఇక.. 8.2 శాతం డివోర్ట్ రేటుతో పశ్చిమ బెంగాల్ మూడో స్థానంలో ఉంది. ఇక నాలుగో స్థానంలో దేశ రాజధాని ఢిల్లీ నిలిచింది. ఢిల్లీలో విడాకుల రేటు 7.7 శాతం ఉండగా ఇది మరింత పెరిగే అవకాశం ఉందని రిపోర్టు వెల్లడించింది. ఇక ఆ వెంటనే 7.1 శాతంతో తమిళనాడు ఐదో స్థానంలో ఉంది. ఇక 6.7 శాతంతో తెలంగాణ ఈ జాబితాలో ఆరో స్థానంలో నిలిచింది. చివరికి 6.3 శాతం విడాకుల రేట్‌తో కేరళ ఏడో స్థానంలో కొనసాగుతోంది. అయితే పెళ్లి చేసుకున్న దంపతుల మధ్య స్వేచ్ఛ, సమానత్వం, ఆర్థిక స్థిరత్వం, అనుమానాలు, అభద్రతాభావం, వ్యక్తిగత అలవాట్లు ఇలా రకరకాల కారణాలే విడాకులకు దారి తీస్తున్నట్టు అధ్యయనాలు చెప్తున్నాయి. ప్రధానంగా పితృస్వామ్య వ్యవస్థ ఆచారాలను భరించలేక చాలా మంది మహిళలు విడాకులు తీసుకుని ఇండిపెండెంట్‌గా బతకాలని నిర్ణయించుకుంటున్నట్టు నిపుణులు చెప్తున్నారు. ఏది ఏమైనా భారత్‌లో కూడా పాశ్చత్య దేశాల మాదిరిగా విడాకుల సంఖ్య పెరిగిపోతుండగా అందులో తెలంగాణ ఆరో స్థానంలో ఉండటం గమనార్హం.

# నిమజ్జనోత్సవాలు వైభవంగా నిర్వహించాలి

**భక్తి శ్రద్ధలతో వేడుకలు చేపట్టాలి**

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ, ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి సిరిసిల్లలో పరిశీలన**



సిరిసిల్ల( ప్రశ్న న్యూస్)ఈ నెల 17 వ తేదీన సిరిసిల్లలో నిమజ్జనోత్సవాలు వైభవంగా నిర్వహించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల కేంద్రంలో నిమజ్జనోత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లు సిరిసిల్ల మానేరు తీరంలో చేస్తుండగా, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ, ఎస్పీ అఖిల్ మహాజన్, ఆయా శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. భక్తి శ్రద్ధలతో వినాయక నిమజ్జన ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని పిలుపు నిచ్చారు. వేడుకలకు ప్రభుత్వం సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. అధికారుల సూచనలు మండపాల నిర్వాహకులు, యువత, స్థానిక ప్రజాప్రతినిధులు పాటించి, సహకరించాలని కోరారు. ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో చేసుకోవాలని పిలుపునిచ్చారు. పోలీస్ శాఖ నిబంధన మేరకు సౌండ్ బాక్స్ లు పెట్టుకోవాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని, వేడుకలు విజయవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మున్సిపల్, సెస్, మత్స్య, పోలీస్ తదితర శాఖల ఆధ్వర్యంలో చేపట్టే ఏర్పాట్లపై చర్చించారు. కావాల్సిన క్రేన్స్, జేసీబీలు, విద్యుత్ దీపాలు, నీటి సదుపాయం కల్పించాలని కమిషనర్ ను ఆదేశించారు. అన్ని మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా నిర్ణీత సమయానికి తరలించి, సహకరించాలని కోరారు. మత్స్య శాఖ, అగ్ని మాపక శాఖలు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని విప్ సూచించారు.

### మున్సిపల్ ఆద్వర్యంలో ఏర్పాట్లు

సిరిసిల్ల మున్సిపల్ ఆద్వర్యంలో నిమజ్జనానికి ఈ నెల 17-09-2024 నుంచి 18-09-2024 వరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. సిరిసిల్ల మానేరు తీరంలో బారికేడ్లు, టెంట్లు, నీటి వసతి, పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్, క్రేన్లుకు కలిపి మొత్తం 62 మందిని,

10 మంది ఈతగాళ్ళు, వైద్య ఆరోగ్య శాఖ కేంద్రం, ప్రతి దానికి సంబంధించి సిబ్బందిని షిఫ్ట్ ల వారీగా నియమించారు. వారి పర్యవేక్షణకు ఒక ప్రత్యేక అధికారి నియమించారు.

అలాగే సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడు, చంద్రంపేట, ముస్టిపల్లి, చిన్న, పెద్ద బోనాల, పెద్దూర్, సర్దాపూర్లో అధికారులను నియమించారు.

### జిల్లాలో 2200 విగ్రహాలు

జిల్లాలో మొత్తం 2200 వినాయక విగ్రహాలు ఏర్పాటు చేశారని ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలో 400, వేములవాడ పట్టణంలో 300, ఆయా మండలాలు, గ్రామాల్లో కలిపి మొత్తం దాదాపు 2200 ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా నిర్ణీత సమయానికి విగ్రహాలను నిమజ్జనానికి తరలించాలని, వేడుకలు విజయవంతంగా ముగిసేలా సహకరించాలని కోరారు.

ఈ పరిశీలనలోమున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా, ఆర్డీవో రమేష్, డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మీర్జా ఫసహత్ అలీ బేగ్, తహసిల్దార్ ఎండీ షరీఫ్ మొహియొద్దీన్ ఆయా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చెత్త కుప్పలు కావు.. చెత్త దిబ్బలు

- మణికేశ్వర్ నగర్ పై పగ పెంచుకున్నది ఎవరు.?- చెత్తకుప్పలను తొలగించడంలో డిసి, డిఎంహెచ్ఓ విఫలం
- జిహెచ్ఎంసిలో పడకేసిన పారిశుభ్రం- కమిషనర్ ఆమ్రపాలి పర్యటనలు ఉత్తుత్తిదేనా.?



**తార్నాక (ప్రశ్న న్యూస్)** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత జిహెచ్ఎంసి పాలన పూర్తిగా పడకేసింది. ఒకపక్క సమస్యలు మమ్ముల్ని తీర్చలేరంటూ వెక్కిరిస్తుంటే మరోపక్క అధికారుల అవినీతి మమ్మల్ని ఏం చేయలేరంటూ సవాల్ చేస్తుంది. చెత్తకుప్పలు, మురికి, మురుగు పేరుకుపోయిన ప్రదేశాల్లో నివాసాలు ఏర్పరచుకొని మేమున్నామంటూ ఇంటింటికి వెళ్లి వాటి ప్రతాపం చూపిస్తూ డెంగ్యూ మలేరియా, టైఫాయిడ్ లాంటి ప్రాణాంతక వ్యాధులను వ్యాపించి ప్రజల ఆరోగ్యాలతో ఆడుకుంటూ ఉంటున్నాయి. సికింద్రాబాద్ నియోజకవర్గంలోని మణికేశ్వర్ నగర్ లో ప్రజలు ప్రాణాపాయ స్థితిలోకి వెళ్లిన సంఘటనలు, ప్రాణాలు వదిలిన సంఘటనలూ ఉన్నాయి. ఎన్నో సంఘటనలు జరుగుతున్నా రోజు రోజుకి డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ కేసులు పెరుగుతున్నా, వీటిని అరికట్టాలంటే ముందుగా పరిసర ప్రాంతాల్లోని మురుగు, చెత్తా చెదారాన్ని తొలగించాలి, అవసరమైన చోట శాశ్వత మార్గ పనులు చేపట్టాలి కానీ జిహెచ్ఎంసి పరిధిలో ఎక్కడ ఈ పరిస్థితి కనిపించడం లేదు మెడికల్ అధికారులు చెత్తకుప్పలను శుభ్రపరచడంలో పూర్తిగా విఫలం చెందుతున్నారు స్థానిక ప్రజాప్రతినిధులు సైన్యం పట్టించుకోకపోవడం విస్మయాన్ని కలిగిస్తోంది దానితో కాంగ్రెస్ ప్రభుత్వం లో పాలన పడకేసిందా అంటూ ప్రజలు గుసగుసలాడుతున్నారు. దీని కనుగుణంగా నే జిహెచ్ఎంసి పారిశుద్ధ కార్మికులు ముందుండి అహర్నిశలు శ్రమించి వారి విధుల్లో భాగంగా వీధుల్ని శుభ్రపరుస్తూ ఉంటారు. అంతేకాకుండా ఇంటింటి కి వెళ్లి వాహనాల ద్వారా చెత్త సేకరించి చెత్త కనబడకుండా వారి బాధ్యతను నిర్వహిస్తున్నారు. ఇంతవరకు బాగానే వుంది. కానీ కొంతమంది ఉన్నతాదికారుల దృష్టిలోపమో, నిర్లక్ష్యమో శాశ్వత పరిష్కార మార్గాలు చూపకపోవడం వల్ల క్రింది స్థాయి ఉద్యోగులకి సరియైన సూచనలు ఇవ్వకపోవడం వల్ల కొన్ని ప్రదేశాల్లో చెత్త కుప్పలు పేరుకుపోయి బస్తీల్లో ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారు. పత్రికలో కథనాలు వచ్చినా అధికారులు చర్యలు తీసుకోకపోవడం పై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



### ముందుగా చెత్త దర్శనం తర్వాత కాలనీ దర్శనం అద్వాన్న పరిస్థితి

మానికేశ్వరి నగర్ లోకి అడుగుపెట్టగానే ముందుగా నేనున్నానంటూ దర్శనమిచ్చేది పేరుకుపోయిన చెత్త కుప్పే, దాని ముందు నుంచి వెళ్తే ముక్కు బెదిరి దిమ్మ తిరగాల్సిందే అదీ బస్తీ ప్రధాన రహదారిపై ఎల్లవేళలా 24 గంటలు దర్శమిస్తూనే ఉంటుంది. కళ్ళు లేని వారిని తీసుకువెళ్లిన ఈ చెత్త కుప్ప వాసనతో మనం మనికేశ్వర్ నగర్ కు వచ్చేసామా అంటూ కచ్చితంగా అడుగుతారు అంతా దుర్గంధం వ్యాపిస్తుంది. పారిశుద్ధ కార్మికులు దాన్ని శుభ్రం చేసినా మరు క్షణం నుంచే మళ్లీ చెప్తా వేస్తూనే ఉంటారు. చెత్త సేకరణ కోసం ఆటోలు వచ్చిన మరి ఈ చెత్తకుప్ప ఎందుకు ఉందో ఏ ఎం ఓ హెచ్ కె తెలియాలి. పారిశుద్ధ కార్మికులు శుభ్రం చేస్తూ ఉంటారు కానీ అధికారులు మాత్రం దీనికి శాశ్వత పరిష్కార మార్గం చూపరు. జనావాసాలు ప్రారంభమైన ప్రదేశం లోనే ఈ చెత్తకుప్ప దర్శమిస్తూ ఉంటుంది, దీని పరిసర ప్రాంతాల్లో అనేక తినుబండారాల దుకాణాలు, అడుగుల దూరంలోనే ఐదు రూపాయల భోజనం ఉంది ఎలా తినాలి. ఎన్నోసార్లు పత్రికల్లో కథనాలు వచ్చినా ఈ ప్రదేశంలోని చెత్త కుప్ప ని శాశ్వతంగా తొలగించడానికి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు.ఇంటింటికి చెత్త సేకరణ జరుగుతుండగా మళ్లీ ఈ చెత్తకుప్పల దర్శనమేంటో ఉన్నత అధికారులకే తెలియాలి. ఇప్పటికైనా నార్త్ జోన్ జోనల్ కమిషనర్ రవికిరణ్ దృష్టి సారించి ఈ ప్రధాన రహదారిపై ఉన్న చెత్తకుప్ప ని శాశ్వతంగా తొలగించడానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.



## అక్రమ వసూళ్ళ పై కొనసాగుతున్న కేసుల పరంపర.

### - ఇనుముల సత్యనారాయణ అనే వ్యక్తిపై రామగిరి పోలీస్ స్టేషన్ లో నమోదైన మరొక కేసు

### కేసుల పరంపర కొనసాగేనా అంటూ మంథని లో జోరుగా చర్చ



మంథని (ప్రశ్న న్యూస్) ఇటీవల మంథని ప్రాంతానికి చెందిన ఇనుముల సత్యనారాయణ పై మంథని పోలీస్ స్టేషన్లో వ్యక్తిగత గన్మెన్లను ఉపయోగించి బెదిరింపులకు పాల్పడుతూ అక్రమ వసూలకు తెర లేపారని విషయంలో కేసు నమోదైన విషయం తెలిసింది. దీనికి ప్రతిస్పందిస్తూ సత్యనారాయణ సైతం తనపై అక్రమంగా కేసులు పెడుతున్నారని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా కలవచర్ల గ్రామానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారుల నుండి పెద్ద మొత్తాల్లో డబ్బులు డిమాండ్ చేసి తమకు డబ్బులు ఇవ్వకుంటే చంపేస్తానంటూ తన గన్ మెన్ ను ఉపయోగించి బెదిరింపులకు పాల్పడ్డాడు అంటూ రామగిరి పోలీస్ స్టేషన్లో మరో కేసు నమోదు కావడంతో సత్యనారాయణ అక్రమాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. దీనిపై మంథని ప్రధాన చౌరస్తాలో జోరుగా చర్చలు కొనసాగుతున్నాయి. మంథనిలో సైతం పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేశారని ఆరోపణలు ఉన్నాయి. సత్యనారాయణ పై రెండు కేసులు నమోదు కావడంతో తన ద్వారా ఇబ్బంది పడ్డ వ్యక్తులంతా త్వరలో పోలీస్ స్టేషన్లకు క్యూ కట్టే ఆలోచనలో ఉన్నట్టు సమాచారం.మంథని మున్సిపల్ పరిధిలో సైతం ఇళ్ల నిర్మాణాల విషయంలో మున్సిపల్ లో పదవిలో ఉన్న కొంతమంది వ్యక్తులతో కలిసి అక్రమ వసూళ్ళ కు తెరలేపారని, ఇప్పుడు సత్యనారాయణ పై కేసులు నమోదు కావడంతో పదవిలో ఉన్న వ్యక్తుల్లో సైతం గుబులు మొదలైందని జోరుగా చర్చ కొనసాగుతోంది. నూతన కార్యవర్గం ఏర్పాటైన తర్వాత సతీష్ కొంతమంది పదవిలో ఉన్న వ్యక్తులతో కలిసి ఇంటి పర్మిషన్ల పేరుతో పెద్ద మొత్తంలో డబ్బులు దండుకున్నారని అప్పట్లో ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో సతీష్ అండ్ టీం ద్వారా ఇబ్బంది పడ్డ వ్యక్తులు పోలీస్ స్టేషన్ ను ఆశ్రయిస్తే తమ పరిస్థితి ఏంటి అనే ఆలోచనలో తలామునకులవుతున్నట్టు సమాచారం.చూడాలి మరి ఈ కేసుల పరంపర ఇలాగే కొనసాగుతుందా బెదిరింపులకు దిగుతూ అక్రమ వసూలకు పాల్పడిన వ్యక్తులకు చట్టపరంగా చర్యలు ఉంటాయా లేదా అనేది వేచి చూడాలి.

## అప్పాజీపల్లి మొగుల చెరువు కట్టకు గండి

### గండిని పూడ్చిన మండల గౌడ సంఘం అధ్యక్షుడు సునీత వెంకట్ గౌడ్



కొల్చారం .మండల పరిధిలోని భారీ వర్షాలు కురవడంతో అప్పాజీపల్లి .మొగుళ్ళ చెర్వు కట్టకు గండిపడడంతో కట్టకింద పొలాల్లో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు మాజీ సర్పంచ్ సునీత వెంకట్ గౌడ్ దృష్టికి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పహాద్ చెప్పడంతో మాజీ సర్పంచ్ సునీత వెంకట్ గౌడ్ . గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడుపహాద్ పాషా. స్పందించి గండి పడిన కట్టకు ట్రాక్టర్లతో మొరం పోసి గండి పూడిప్చి వేశారు పూడ్చడంతో రైతులుసంతోషం వ్యక్తం చేశారు మాజీ సర్పంచ్ సునీత వెంకట్ గౌడ్ కి ఫహద్ పాషా.కి ధన్యవాదాలు తెలిపారు. మట్టి పోయడానికి సహకరించిన ట్రాక్టర్స్ ఓనర్ పహాద్ పాషా, శ్రీకాంత్ గౌడ్, పంచాయతీ సెక్రటరీ, పణింద్ర, కార్యక్రమంలో కొరంపల్లి వెంకటేశం, చింతల కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవ మరిచి, పరువు తీసుకుంటున్న ప్రజా నాయకుల

### విజయ్ కుమార్ నారమళ్ళ జర్నలిస్ట్



మంథని ( ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో నాయకుల మధ్య మాటల యుద్ధాలు, వాడుతున్న భాష, ప్రజా నాయకులమని మరచి, మీడియా సాక్షిగా ఒకరిపై ఒకరు ,నోరు పారేసుకుంటున్న, వీళ్ళనేనా మనం ఎన్నుకున్నది, వీరేనా మనకు సేవ చేసేది అని తెలంగాణ ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు, కౌశిక్ రెడ్డి , గాంధీల మధ్య జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే సిగ్గుపడేలా ఉన్నాయి, ఒకరు టిఆర్ఎస్ అయితే ఒకరు కాంగ్రెస్, వీళ్ళిద్దరి కారణాలు ఏమైనా వీదికెక్కి తిట్టుకోవడం, దాడులు చేయడం, దీనికి కార్యకర్తలని బలి చేయడం, ఇలాంటి సంఘటనలు మీడియా చిత్రీకరిస్తుంటే, ఒకరినొకరు దూషించుకుంటూ ఉంటె, దాడులు చేస్తా ఉంటే, పోలీసులు అడ్డుకోలేకపోవడం వెనుక ఏమైనా అంతర్యం ఉందా అనేది చూడాలి, ఇది చాల చాలదు అన్నట్టు ఈ గొడవలోకి హరీష్ రావు దూరి హంగామా చేశారు,ప్రజాసేవ చేయమని ఓటు వేసి గెలిపిస్తే, వ్యక్తిగత కక్షలతో దాడులు చేసుకోవడం సిగ్గుచేటని విజయ్ అన్నారు, బహిరంగంగానే వీరు ఒకరినొకరు దారుణంగా తిట్టుకోవడం వలన, ప్రజా సేవకుల పైన అసహ్యం కలిగేలా ఉన్నాయన్నారు, పాడి కౌశిక్ రెడ్డి తనను గెలిపించకపోతే ఆత్మహత్య చేసుకుంటానని ఎమోషనల్ మాటలతో గెలిచిన వ్యక్తి, ఇప్పుడు టిఆర్ఎస్ లో ఫైర్ బ్రాండ్ గా మారి ఆవేశంతో ఊగిపోతున్నారు, ప్రజా సమస్యలు వదిలేసి పరువు తీసుకునే పనులు చేస్తున్న ఈ నాయకులను చూస్తుంటే ఆశ్చర్యం కలుగుతుంది, కొత్తగా ఆంధ్ర ,తెలంగాణ వాదనని కౌశిక్ రెడ్డి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నారు, దీని ద్వారా తెలంగాణ రాష్ట్రంలో అల్లర్లు సృష్టించే ప్రయత్నం లేదా తెలంగాణ ఆంధ్రుల మధ్య గొడవలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నట్టుగా అనిపిస్తుంది, ఇప్పటికైనా ఈ వ్యక్తిగత విమర్శలు ఆపేసి, ప్రజాసేవ పైన దృష్టి సారించాలని, అసభ్యకర దూషణలు లేదా ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించే ప్రయత్నం ఎవరు చేసినా ప్రభుత్వం కఠినంగా నిర్ణయం తీసుకొని శిక్షించాలని ప్రజలు కోరుకుంటున్నారు..

## గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

### దుర్గ భవాని గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) కొల్చారం కొల్చారం మండల పరిధిలోని అప్పాజీ పల్లి గ్రామం వినాయక నవరాత్రి ఉత్సవాలు భాగంగా శ్రీ దుర్గా భవాని మండలి వద్ద శుక్రవారం వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు సాయంత్రం అన్నదాన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుక్రవారం ఏడో రోజు నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దుర్గ భవాని గణేష్ మండలి ఆధ్వర్యంలో మండలి సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఏటా అన్న ప్రసన్న వితరణ కార్యక్రమాన్ని చేపడతామన్నారు పెద్ద ఎత్తున గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు ప్రతి సంవత్సరం దుర్గా భవాని గణేష్ మండలి ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని దుర్గ భవాని గణేష్ మండలి సభ్యులు తెలిపారు దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ విఘ్న లను తొలగించి వినాయకుని అనుగ్రహంతో ప్రజలందరూ పాడిపంటలతో సుభిక్షంగా సంతోషంగా ఉండాలని కోరుతున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో తిమ్మకపల్లి దుర్గాప్రసాద్.

కౌడిపల్లి కృష్ణ. తిమ్మకపల్లి రాకేష్. చింతకింది మహేష్. కౌడిపల్లి ఏగొండ. చింతకింది రమేష్. తిమ్మక్కపల్లి అశోక్. చింత కింది రాజు. తిమ్మకపల్లి యాదగిరి. కోరంపల్లి సాయికుమార్. చింతకింది మల్లేశం. చింతకింది కృష్ణ.. కొంగోటి వీరేశం సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గణేషుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ సర్పంచ్ మాధవి శ్రీశైలం



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ ) కొల్చారం మండల పరిధిలోని తుక్కాపూర్ గ్రామంలో శుక్రవారం నాడు మాజీ సర్పంచ్ మాధవి శ్రీశైలం ఆధ్వర్యం లో గణేశుడికి ప్రత్యేక పూజ నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ మాధవి శ్రీశైలం మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజలు మహా హారతి అనంతరం భక్తుల తీర్థప్రసాదాల వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని వారు తెలిపారు, వినాయక పూజలతో ఈ ప్రాంతమంతా గణేష్ నామస్మరణంతో మార్మోగుతుంది గణేష్ నవరాత్రులు సందర్భంగా వినాయక మండపంలో పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి కృపకు పాత్రులవ్వాలని తుక్కాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ మాధవి శ్రీశైలం గణేషుడిని వేడుకున్నారని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతోనే ఉన్నత లక్ష్యాల సాధన రిటైర్డ్ ప్రిన్సిపాల్ అంబరీష్




మంథని( ప్రశ్న న్యూస్) విద్యార్ధి దశ నుండి క్రమశిక్షణతో జీవిస్తే ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని రిటైర్డ్ ప్రిన్సిపాల్ అంబరీష్ అన్నారు. శుక్రవారం మంథని ప్రభుత్వ బాలికల జూనియర్



కళాశాలలో జరిగిన ఫ్రెషర్ డే వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా అయన మాట్లాడుతూ చిన్న వయసులో ఉన్నపుడే ఉన్నత ఆశయాలను అలవర్చుకోవాలని సూచించారు. విద్యార్ధి దశలో ఇంటర్ ఎంతో కీలకంగా ఉంటుందన్నారు. ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం మాట్లాడుతూ ఈ కళాశాల స్థాపించి నేటికీ ముప్పై ఏళ్లు గడిచాయన్నారు. విద్యార్థులు చదువే కాకుండా అనేక అంశాల్లో కూడా ప్రతిభ కనబరచాలన్నారు. ఈ కలశాలలో పని చేసి బదిలీ పై వెళ్లిన సిబ్బంది శ్రీనివాస్, అర్జయ్య, పద్మ లను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కొండమిది ఝాన్సీ, పనకంటి శశాంక్, జగన్నాథుల తిరుపతి, రావుల తిరుమల్, మ్యేకల శ్రీదేవి, హనుమండ్ల నగేష్, ఎల్ ఆర్ కే రెడ్డి, బొల్లవరం శ్రీధర్ రావు, కొమురయ్య, మానస, దీపరాణి, రజిత, సిబ్బంది కుక్కల రాజయ్య, బియాబ్బని, సుజాత, అనసూర్య, ప్రభాకర్ పాల్గోన్నారు.

## గ్రామపంచాయతీ వ్యవస్థను సర్వ నాశనం చేసింది బిఆర్ఎస్ పార్టీటే

### డిసిసి అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )** నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు తమ ఉనికిని కాపాడుకోవడానికి రైతుల మనోధైర్యాన్ని దెబ్బతీయడం చాలా దురదృష్టకరం. టిఆర్ఎస్ నాయకులకు రుణమాఫీ గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. హరీష్ రావు మాట్లాడుతూ సర్పంచుల బిల్లులు దారి మళ్ళించారని అన్నారు. గత పది సంవత్సరాల నుంచి ఆర్థిక మంత్రిగా జిల్లా మంత్రిగా ఉండి ఏం చేశారని ప్రశ్నించారు. గ్రామపంచాయతీ వ్యవస్థను నాశనం చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వం. నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి 100 పడకలు ఉన్న ఆసుపత్రిని 75 పడకు చేసిన చరిత్ర హరీష్ రావుది. టిఆర్ఎస్ పార్టీ నిధులు 1500 కోట్లు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో ప్రజలంతా సంతోషముగా ఉన్నారు వంద శాతం రైతు రుణమాఫీ చేస్తాము అన్నారు. హరీష్ రావు కాంగ్రెస్ పార్టీ గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురించి మాట్లాడుతే ఆడుకుంటాము అన్ని హెచ్చరించారు.ప్రచార మాధ్యమాలు ఈ సమాజానికి ఎంతో అవసరం ప్రజాస్వామ్య వ్యవస్థకు జర్నలిజం అనేది ఆయుధంలా భావించేది కాంగ్రెస్ పార్టీ.బిఆర్ఎస్ నాయకులు ప్రజల్లో గందరగోళం సృష్టించి కాంగ్రెస్ పార్టీని బదిలాం చేసి ప్రజలు విభజించే రకం చేస్తున్నారు కనుక టిఆర్ఎస్ పార్టీని రద్దు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మాజీ ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్ వెల్దుర్తి మాజీ ఎంపీపీ నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, లలిత నర్సింగ్, నర్సాపూర్ బ్లాక్ అధ్యక్షులు రిజ్వాన్, నర్సాపురం మండల అధ్యక్షుడు మల్లేష్, వెల్దుర్తి మండల అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి, కొల్చారం మండల అధ్యక్షుడు మల్లేశం గౌడ్, నర్సాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్, కౌడిపల్లి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్లుగారి శ్రీనివాస్ రెడ్డి,నర్సాపూర్ మండల్ ఓబీసీసెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్, నర్సాపూర్ మండల్ మైనార్టీ సెల్ అధ్యక్షులు అజ్మత్, శివంపేట్ మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్, మహేష్, నాగేష్, మణిదీప్ విజయ్ కుమార్ యాదవ్ మోహన్ దాస్ గౌడ్ యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యూత్ ఫర్ సొసైటీ వారు నిర్వహించిన గణపతి నవరాత్రి ఉత్సవాలుకన్నుల పండుగగా జరిగాయి



మంథని ( ప్రశ్న న్యూస్)దమంథని పట్టణం మున్సిపల్ పరిధిలోని శిలేశ్వర సిద్దేశ్వర దేవాలయంలో గణపతి నవరాత్రులు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో తొమ్మిది రోజులు గణనాథునికి రకరకాల పూలతో పూజలు నిర్వహించి నిన్నటి రోజున అన్నదాన కార్యక్రమం చేసినారు ఈరోజు గణపతి హెూమం గణేష్ అయ్యగారు ఆధ్వర్యంలో వేద పండితులతో ఘనంగా గణపతి హెూమం శిలేశ్వర సిద్దేశ్వర దేవాలయంలో ఘనంగా నిర్వహించారు గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వేద పండితులతో ఈ గణపతిని పెట్టిన యూత్ ఫర్ సొసైటీ 2012 -2013 పదవ తరగతి బ్యాచ్ నిర్వాహకులకు వేద పండితులతో ఆశీర్వచనం చేసినారు గణేష్



అయ్యగారు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం కనుల విందుగా ఆనందదాయకంగా శోభాయానంగా కార్యక్రమాలు జరిగినాయి

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన

### కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బండారి గంగాధర్



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) శివంపేట మండల పరిధిలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన కటికే అనసూయ దోమడుగు విగ్నేశ్వర భగవాన్ కి అన్నదాన కార్యక్రమం నిర్వహించి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సంఘ సేవకులు సేవా రత్న అవార్డు గ్రహీత మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారి గంగాధర్ పాల్గొని గణేశుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లుట్ల గ్రామ ప్రజలందరూ పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఆయు ఆరోగ్యాలతో ఉండాలని విగ్నేశ్వరుని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో శ్రీనివాసు, బుర్ర మురళి గౌడ్ పెంటమ్మ రాజు,సంతోష్ బి జి ఆర్ యువసేన సభ్యులు గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ నవరాత్రులు



బడంగ్ పేట్ (ప్రశ్నాన్యూస్) గణేష్ నవరాత్రులో భాగంగా బడంగ్ పేట్ మున్సిఫల్ కార్పోరేషన్ పరిధిలోని శ్రీసాయి బాలాజీ హెూమ్స్ పేస్ 2 కాలనీ రోడ్ నంబర్ 1 లో స్వామి వివేకానంద



యువజన సంఘం ఆధ్వర్యంలో ఆత్యంత సుందరంగా రంగు రంగుల విద్యుత్తు దీపాల మధ్య ఏర్పాటు చేసిన మండపంలో గణనాథుడు ఘనంగా పూజలందుకుంటున్నాడు. ప్రతి రోజు ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాధాల వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు తెలిపారు. అలాగే మండపం వద్ద పలు ఆధ్యాత్మిక, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రతి రోజు భక్తులు స్వామివారి పూజా కార్యక్రమాలల్లో పాల్గోనేందుకు పోటి పడుచున్నారని తెలిపారు. నవరాత్రులో భాగంగా శుక్రవారం నాడు సాయంత్రం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించామని నిర్వాహకులు తెలిపారు. సామూహిక నిమ్మజ్జనం ఆసన్నమవుచున్న తరుణంలో స్వామివారి దర్శనం కోసం మండపానికి భక్తుల తాకిడి పెరిగిందని సాయికుమార్, పవన్ తెలిపారు. భక్తుల సౌకర్యార్థం మండపం వద్ద చేసిన ఏర్పాట్లపై నిర్వాహకుల కృషిని భక్తులు ప్రశంసిస్తున్నారు.

# పెంటపాడు రూరల్ మండలంలో ఆరున్నర కోట్లతో అభివృద్ధి

## - ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్



**తాడేపల్లిగూడెం :** తాడేపల్లిగూడెం నియోజకవర్గం లోని పెంటపాడు తాడేపల్లిగూడెం రూరల్ మండలాల్లో 6:30 కోట్లతో గ్రామాల్లోని రోడ్ల నిర్మాణానికి అనుమతులు వచ్చాయని తాడేపల్లిగూడెం శ్రీనివాస్ పేర్కొన్నారు. పెంటపాడు మండలంలోని కే పెంటపాడు, ఉమామహేశ్వరం, యానాలపల్లి గ్రామాల్లో వివిధ రోడ్లకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బొలిశెట్టి మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో తాడేపల్లిగూడెం నియోజకవర్గం మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి సాయి శక్తుల కృషి చేస్తానన్నారు. గత ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాల వల్ల గ్రామాల అభివృద్ధి కుంటుపడిందని పంచాయతీరాజ్ శాఖ మంత్రి గ్రామ పంచాయతీల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలని ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పార్టీలతో సంబంధం లేకుండా ప్రాంతాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తామన్నారు. నిధులు నేను తీసుకు వస్తాను నాకు సహకారం ఇవ్వండి అంటూ కూటమి నాయకులతో పాటు ప్రతిపక్ష నాయకులను ఆయన కోరారు. ఎవరు అడ్డు వచ్చినా అభివృద్ధిని మాత్రం ఆపలేరని పంచాయతీల అభివృద్ధికి ఇప్పటికే ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళుతున్నాం అన్నారు. ఒకవైపు అభివృద్ధి పనులు చేస్తూనే 2014 నుండి 2019 వరకు గృహ నిర్మాణాలకు ఇచ్చిన హామీ ప్రకారం నిధులను ఖాతాదారులకు అందించేందుకు కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అంగికరించారని అప్పట్లో ఎకౌంట్లో ఒక రూపాయి జమ అయిన వారందరికీ అతి త్వరలోనే తాడేపల్లిగూడెం నియోజకవర్గం లో మూడున్నర కోట్ల రూపాయల మేర లబ్ధి చేకూరను ఉంది అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ ఈతకోట తాతాజీ, పెంటపాడు మండల జనసేన పట్టణ, మండల అధ్యక్షులు పుల్లా బాబి, వర్తనపల్లి కాశి, తెలుగుదేశం నాయకులు కిలపర్తి వెంకట్రావు, దాసరి అప్పన్న, పాలూరి వెంకటేశ్వరరావు, తోట రాజ, కాళ్ళ గోపికృష్ణ, మద్దాల మణికుమార్, కొనకల్ల హరినాథ్, దాసర హైమావతి, దత్తు ప్రసాద్ మరియు ఉమ్మడి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ ఆఫీస్‌పై దాడి కేసులో వైసీపీ నేతలకు ఊరట

**విజయవాడ :** తెలుగు దేశం ఆఫీస్‌పై దాడి కేసులో వైసీపీ లీడర్లు దేవినేని అవినాష్, జోగి రమేష్, తలశిల రఘురామ్, నందిగమ సురేష్‌కు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. వాళ్లకు ముందస్తు బెయిల్ ఇస్తూ సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. విచారణకు సహకరించాలని ఆదేశించింది. పాస్‌పోర్టులను కూడా విచారణ అధికారులకు అప్పగించాలని సూచించింది. ఈ కేసులో ఇప్పటికే మాజీ ఎంపీ నందిగమ సురేష్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ప్రస్తుతం ఆయన గుంటూరు సబ్‌జైలులో ఉన్నారు. ఆయన్ని ఈ మధ్యే వైసీపీ అధినేత జగన్ పరామర్శించారు. ఆయనకి కూడా ఈ కేసులో ఊరట లభించింది. సుప్రీంకోర్టు ముందస్తు బెయిల మంజూరు చేసిన వారిలో నందిగమ సురేష్ ఉన్నారు. ఇప్పటికే ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం వివిధ కోర్టుల్లో వైసీపీ నేతలు తీవ్రంగా ప్రయత్నాలు చేశారు. సెప్టెంబర్ నాలుగో తేదీని ఈ ముందస్తు బెయిల్ పిటిషన్ విచారించిన ఏపీ హైకోర్టు వారి పిటిషన్‌లు కొట్టేసింది. దీంతో వాళ్లు సుప్రీంకోర్టుకు వెళ్లారు. ముందస్తు బెయిల్ పిటిషన్లు కొట్టేసిన వేళ..సుప్రీకోర్టుకు వెళ్లే వరకైనా పోలీసులు అరెస్టు చేయకుండా ఉండేలా ఆదేశాలు ఇవ్వాలని కూడా రిక్వస్ట్ పెట్టారు. కానీ కోర్టు వారి అభ్యర్థనను తోసిపుచ్చింది. అప్పటికే తీర్పు వెల్లడించేసినందున ఇకపై తీర్పులో మార్పులు చేర్పులు చేయడం కుదరదని చెప్పేసింది. కోర్టులో ప్రతికూల నిర్ణయం రావడంతో వెంటనే దాడి కేసులో నిందితులుగా ఉన్న వారంతా అజ్ఞాతంలోకి వెళ్లోపోయారు. వారి సెల్‌ఫోన్‌లు కూడాస్విచ్ఛాఫ్ చేసి పెట్టారు. వీళ్ల కోసం ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపిన పోలీసులు శాఖ ఒక్కొక్కరి ఆచూకీ గుర్తించే పనిలో పడింది. ఈ క్రమంలోనే హైదరాబాద్‌లో తలదాచుకుంటున్న వైసీపీ మాజీ ఎంపీ నందిగామ సురేష్ ను అరెస్టు చేశారు. ఆయనతోపాటు మరో వైసీపీ లీడర్‌ను కూడా అరెస్టు చేశారు. మిగతా వారి కోసం గాలింపు చర్యలు చేపడుతున్న వేళ సుప్రీంకోర్టు వారికి ఊరట ఇస్తూ తీర్పు వెల్లడించింది.

దీంతో ఏ క్షణమైనా నేతలు బయటకు వచ్చే అవకాశం ఉంది. మరో కీలక నేత, మాజీ మంత్రి జోగి రమేష్ కూడా ఇలాంటి కేసులోనే ఇరుక్కున్నారు. చంద్రబాబు ఇంటిపైకి దండెత్తారు. ఈ కేసులో జోగి రమేష్ ప్రధాన నిందితుడిగా ఉన్నారు. ఈ కేసులో అరెస్టు ఖాయమని భావించిన జోగి ఇప్పటి వరకు అజ్ఞాతంలో ఉంటూ వచ్చారు. ఇప్పుడు ఆయనకి కడా సుప్రీం కూడా బెయిల్ మంజూరు చేసింది.

## బస్సు కింద పడి చిన్నారి మృతి

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో శుక్రవారం ఘోర విషాదం జరిగింది. ఐదేళ్ల చిన్నారి స్కూల్ బస్సు కింద పడి ప్రాణాలు కోల్పోయింది. పోలీసులు, బాధిత కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ జిల్లా జీడిమెట్ల దుండిగల్ పీఎస్ పరిధిలోని మల్లంపేట్‌లో గల ఒక్‌లీఫ్ స్కూల్ బస్సు ప్రమాదంలో చిన్నారి అక్కడికక్కడే మృతి చెందింది. ఫస్ట్ క్లాస్ స్టూడెంట్ మహన్విత (5) పై నుంచి స్కూల్ బస్సు వెళ్లడంతో ఈ దారుణం జరిగింది. గమనించిన స్కూల్ యాజమాన్యం వెంటనే చిన్నారిని ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు. బస్సు నుంచి జారి పడి చిన్నారి మృతి చెందినట్లు స్కూల్ యాజమాన్యం పాప తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు.స్కూలుకు చేరుకున్న చిన్నారి తల్లిదండ్రులు యాజమాన్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కన్నీటితో పాఠశాల వద్ద ఆందోళన నిర్వహించారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని వివరాలు సేకరించారు. అయితే, బస్సు డ్రైవర్‌ను అక్కడి నుంచి పంపించేశారని.. కేసును తప్పుదోవ పట్టించేందుకు యత్నిస్తున్నారని చిన్నారి బంధువులు ఆరోపించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నా ఇల్లే క్యాంప్ ఆఫీస్- పవన్

**విజయవాడ :** ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యామ్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వం తనకు కేటాయించిన క్యాంపు కార్యాలయాన్ని ఖాళీ చేసి తిరిగి ఇచ్చేస్తున్నారు. ఆఫీస్‌లోనే ఇప్పటి వరకు తను బస చేస్తున్న బిల్డింగ్‌నే క్యాంపు కార్యాలయంగా మార్చుకోనున్నారు. విజయవాడలోని ఇరిగేషన్ భవన్‌ను డిప్యూటీ సీఎంగా, కీలక శాఖల మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పవన్ క్యాలణ్‌కు ప్రభుత్వం కేటాయించింది. అక్కడే వరుస సమీక్షలు అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేశారు. అయితే ఇప్పుడు అక్కడ సమస్యలు ఎదురవుతున్నట్టు ఫిర్యాదులు రావడంతో ఆ కార్యాలయాన్ని ఖాళీ చేయాలని నిర్ణయించుకున్నారు. ఇప్పటి వరకు పవన్ కల్యాణ్ క్యాంపు కార్యాలయంగా ఉన్న భవనానికి వెనుకాలే కోర్టుల సముదాయం ఉంది. అందుకే అక్కడకు వెళ్లి వచ్చే వారికి పవన్ కల్యాణ్ రాకపోకలతో ఇబ్బందిగా మారుతుందని ఫిర్యాదులు అందాయి. పవన్ వచ్చి వెళ్లేటప్పుడు ట్రాఫిక్ నిలిపేయడం, అధికారుల రాకపోకలతో కూడా కోర్టులకు వెళ్లే వచ్చే వాళ్లకు ఇబ్బందులు తప్పడం లేదని ఆయన దృష్టికి వచ్చింది. ప్రజలు పడుతున్న ఇబ్బంది గమనించిన పవన్ కల్యాణ్ ఆ భవనాన్ని ఖాళీ చేయాలని భావించారు. గత కొద్ది రోజులుగా పార్టీ దగ్గర ఉన్న తను బస చేసే బిల్డింగ్‌లోనే సమీక్షలు నిర్వహించారు. ఇకపై దాన్నే క్యాంపు కార్యాలయంగా మార్చుకోవాలని చూస్తున్నారు. అందుకే అధికారికంగా తనకు కేటాయించిన భవనాన్ని ప్రభుత్వానికి తిరిగి ఇచ్చేశారు. తనకు ఆ భవనాన్ని కేటాయించినందుకు చంద్రబాబుకు కృతజ్ఞత చెప్పారు.మంగళగిరిలో జనసేన కోసం ఐదు అంతస్తుల ఆఫీస్ కడుతున్నారు. ఇప్పటికే నిర్మాణం శరవేగంగా సాగుతోంది. మొదటి రెండు అంతస్తులు మరింత వేగంగా పూర్తి చేసి అందులోకి త్వరలో వెళ్లిపోవాలని చూస్తున్నారు. ఈ లోపు తాత్కాలిక క్యాంపు కార్యాలయంగా తను బస చేసే బిల్డింగ్‌ను వాడుకోనున్నారు. ఇప్పటికే జనసేనకు సంబంధించిన కార్యక్రమాలన్నీ అదే బిల్డింగ్‌లో జరుగుతున్నాయి. ఇకపై దాన్నే అధికారి క్యాంపు కార్యాలయంగా మార్చుకుంటున్నట్టు పవన్ కల్యాణ్ తెలిపారు.

## బోట్లను కట్ చేసేందుకు నానా తంటాలు

**విజయవాడ :** ప్రకాశం బ్యారేజ్ గేట్ల దగ్గర ఇరుక్కుపోయిన బోట్ల తొలగింపు బిగ్ ఛాలేంజ్‌గా మారింది. బోట్ల తొలగింపు ప్రక్రియ నిపుణుల నైపుణ్యానికి సవాల్ విసురుతోంది. డైవింగ్ టీమ్‌లు, అండర్ వాటర్‌లో కటింగ్ ఎక్విప్‌మెంట్లు, స్పెషలిస్టులు అంతా పదుల సంఖ్యలో యాక్షన్‌లోకి దిగి తీవ్రంగా శ్రమిస్తున్నా? బోట్ల తొలగింపు క్లిష్టంగా మారింది. ఎయిర్ బెలూన్లు పెట్టి బోట్లను పైకి తేవాలని భావించారు కానీ వాటర్ లెవల్ తగ్గిపోవడంతో అదీ కూడా సాధ్యం కాలేదు. దీంతో అండర్ వాటర్ ఆపరేషన్ ప్రక్రియ కొనసాగిస్తున్నారు. దాదాపు 12 అడుగుల నీటి లోపలకు వెళ్లి పడవలను స్కూబా టీం గ్యాస్ కట్టర్లతో కత్తిరిస్తోంది. మొత్తం కత్తిరిస్తే ముక్కలను వెలికి తీసేందుకు అవకాశం ఉంటుంది. ముందు ఒక్కొక్క పడవ 40 టన్నులు ఉంటుందనుకున్నారు. కానీ ఒక్కొక్క పడవ 60 నుంచి 65 టన్నుల బరువు ఉంటుందని నిపుణులు అంచనా వేశారు. ఇంత భారీ పడవను కట్ చేసేందుకు సిబ్బంది నానా తంటాలు పడుతున్నారు.బోట్ల తొలగింపునకు ముందే ఇంజనీర్లు ప్రణాళికలు రూపొందించారు. ప్లాన్‌లో భాగంగా బోట్లను క్రేన్ ద్వారా లిఫ్ట్ చేయాలని ప్రయత్నించినా సాధ్య పడలేదు. ఇక చేసేది లేక అధికారులు ఆ బోట్లను ముక్కలు చేసే పనిని వేగవంతం చేశారు. అయితే బోట్లు చాలా దృఢంగా ఉండటంతో కొంతమేర మాత్రమే కట్ చేయగలిగారు. పడవ చుట్టుకొలత 40 మీటర్ల వరకు ఉందని అంచనా వేశారు. నీటి లోపల బోట్లకు అడ్డంగా భారీ ఇనుప గడ్డర్లు ఉండటంతో పనులు చాలా స్లోగా సాగుతున్నాయి. పడవ అడుగు భాగం మూడు లేర్లుగా ఉన్నట్లు గుర్తించారు. దీంతో ఈ ప్రక్రియ మరికొన్ని రోజులు పట్టే అవకాశం ఉంది.ముందు ఒక బోటును కట్ చేయడం అయిపోయాక ఆ ముక్కలను భారీ క్రేన్లతో బయటకు వెలికి తీసి.. మరో రెండు పడవల కోతను మొదలుపెడతామని అధికారులు చెబుతున్నారు. ఈ బోట్ల తొలగింపు ప్రక్రియను మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలిస్తున్నారు. అండర్ వాటర్ ఆపరేషన్ కొనసాగుతోతుందని తెలిపారు. కాకినాడ నుంచి బోట్లు తొలగింపులో అనుభవం ఉన్న అబ్బులుని తీసుకొస్తున్నామని తెలిపారు.ఒక్క బోటు ఖరీదు రూ.50 లక్షల వరకు ఉంటుందని చెబుతున్నారు. ఇంత విలువైన పడవలు తమవేనని ఎవ్వరూ ముందుకు రాకపోవడం అనుమానాలకు తావిస్తోందని అధికారులు తెలిపారు. ఈ బోట్లను తొలగించేందుకు, ధ్వంసమైన కౌంటర్ వెయిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు తెలుస్తోంది.

## విమోచనమా... ప్రజాపాలనమా...

**హైదరాబాద్ :** తెలంగాణలో అరాచక పాలనతో ప్రజల జీవితాలతో చెలగాటం ఆడి, ఎంతోమంది ప్రాణాలను బలిగొన్న రాజాకారులను తరిమికొట్టిన గడ్డ తెలంగాణ. ఈ పోరాటంలో ఎంతో మంది అసువులుబాశారు. వారిని స్మరించుకునేందుకు తెలంగాణ విమోచన దినాన్ని జరుపుతున్నారు. అయితే గత పదేళ్ళుగా బీఆర్ఎస్ అధికారంలో ఉండి తెలంగాణ విమోచన ఉత్సవాలకు దూరంగా ఉంది. అయితే భారతీయ జనతా పార్టీ మాత్రం తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహిస్తూ వచ్చింది.తెలంగాణ విమోచన దినాన్ని గత రెండేళ్ల నుండి సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించారు బీజేపీ నేతలు. నిజాం పాలన అదే విధంగా వారి వికృత చేష్టలు వెల్లగడుతూ ప్రత్యేక స్టాళ్లు కూడా ఏర్పాటు చేశారు. వారి పాలన ఏ విధంగా ఉందనేది అద్దం పట్టే విధంగా ఆ ఫోటో ఎగ్జిబిషన్ లో కనిపించేది. అయితే గత పదేళ్ల నుండి అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఉత్సవాలకు దూరంగా ఉండటంతో బీజేపీ ఆధ్వర్యంలోనే జరిపించారు. అయితే ఈసారి కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం సెప్టెంబర్ 17న ప్రజాపాలన దినోత్సవం జరపాలని భావిస్తోంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే అన్ని జిల్లాలో ఏర్పాట్లు చేయాలని సర్క్యులర్ జారీ చేసింది రాష్ట్ర ప్రభుత్వం, ప్రత్యేకంగా జిల్లాకు ఇంచార్జులుగా మంత్రులను నియమించారు.తెలంగాణలో ప్రజా పాలన నడుస్తోంది. మా ప్రభుత్వం అందరితో కలిసి అభివృద్ధి కోసం పాటు పడతాం. కేంద్ర ప్రభుత్వంతో సత్సంబంధాలు కొనసాగిస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం, తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తుందా లేదా అనేది ఇప్పుడు చర్చ జరుగుతుంది. ఇప్పటికే సెప్టెంబర్ 17 ను ప్రజా పాలన దినోత్సవాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నదీ ఆసక్తికరంగా మారింది.

## శ్రీకాళహస్తీశ్వరాలయంకు రూ.1.15లక్షల వెండి గిన్నెల వితరణ



**శ్రీకాళహస్తి** శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో పవిత్రోత్సవాల సందర్భంగా ఉత్సవాలకు వాడుకునేందుకు రూ.1.15లక్షల విలువ చేసే వెండి గిన్నెలను శ్రీకాళహస్తికి చెందిన మదన్మోహన్ నాయుడు అనే భక్తుడు కుటుంబ సభ్యులతో కలసి శుక్రవారం విరాళంగా అందజేశారు. ఆలయ అధికారులు, వేదపండితులు ఈ విరాళం స్వీకరించారు. దాతకు కృతజ్ఞతలు తెలియచేసి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## కౌశిక్ రెడ్డిని పార్టీ వాళ్లు రెచ్చగొడుతున్నారు

**హైదరాబాద్ :** బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నీ కెపాసిటీ ఎంతో మాకు తెలుని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఎద్దేవా చేశారు. పీఏసీ ఛైర్మన్ అరెకపూడి గాంధీ నివాసానికి వెళ్లిన దానం.. అక్కడే మీడియాతో మాట్లాడారు. కౌశిక్ రెడ్డి రెచ్చగొట్టే మాటలు మాట్లాడుతున్నారని, ఆయనను ఆ పార్టీ నేతలు కావాలనే రెచ్చగొడుతున్నారని ఆరోపించారు.కౌశిక్ రెడ్డి రెచ్చిపోయి గాంధీ ఇంటి మీద జెండా ఎగరవేస్తానని రెచ్చగొటే వ్యాఖ్యలు చేశారని గుర్తు చేశారు. హరీశ్ రావు కూడా దీనిని ప్రోత్సహించడం సరైంది కాదన్నారు. కౌశిక్ రెడ్డి ప్రాంతీయ వాదాన్ని రెచ్చగొడుతున్నారని, ఆయన చేసిన వ్యాఖ్యలు పార్టీ నిర్ణయమా? లేదా కౌశిక్ రెడ్డి వ్యక్తిగతమా? అని ప్రశ్నించారు. ఒకవేళ ఆయన వ్యక్తిగతంగా చేసిన వ్యాఖ్యలు అయితే వెంటనే కౌశిక్ రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని వ్యాఖ్యానించారు.కాగా, కూకట్‌పల్లి వివేకానంద నగర్‌లోని అరెకపూడి గాంధీ నివాసానికి ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ చేరుకున్నారు. తనను బ్రేక్ ఫాస్ట్ చేసేందుకు గాంధీ ఆహ్వానించడంతోనే వచ్చినట్లు, ఓ సహచర ఎమ్మెల్యేగా వెళ్లినట్లు దానం వెల్లడించారు. ఈ నేపథ్యంలో దానం నాగేందర్‌ను గాంధీ ఇంటికి వెళ్లేందుకు అనుమతించడంపై బీఆర్ఎస్ నాయకులు మండిపడుతున్నారు.ఇదిలా ఉండగా, బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలంటూ కౌశిక్ రెడ్డి సవాల్ విసరగా.. రెండు పార్టీల మధ్య యుద్ధం మొదలైంది. మొదట కౌశిక్ రెడ్డి.. కాంగ్రెస్ పార్టీలో చేరిన అరెకపూడి గాంధీ ఇంటిపై జెండా ఎగరవేస్తానని చెప్పడంతోనే గాంధీ అనుచరులు కౌశిక్ రెడ్డి ఇంటి వద్దకు వెళ్లారు. దీంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.ఇందులో భాగంగానే, దానం నాగేందర్ బీఆర్ఎస్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశానికి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఇల్లే దొరికిందా? అన్నారు. గాంధీ నివాసంలో బీఆర్ఎస్ సమావేశం పేరిట ఆయనను బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కౌశిక్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో ఉన్న అగ్రనేతల అండతో రెచ్చగొట్టే మాటలు మాట్లాడుతున్నారన్నారు. చీర, గాజులు చూపించి వ్యాఖ్యలు చేయడం ఏంటని, మహిళలు త్వరలోనే కౌశిక్ రెడ్డికి తడాఖా చూపిస్తారన్నారు. అంతకుముందు బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తామని పగటి కలలు కంటోందని విమర్శలు చేశారు. తాను ఆరు సార్లు ఎమ్మెల్యేగా గెలిచానని, కాంగ్రెస్ లోకి వచ్చిన ఎమ్మెల్యేలు మొత్తం సీనియర్లని దానం పేర్కొన్నారు. తాను కూడా హైదరాబాద్ వాడినని, ఒక్క పిలుపుతో బీఆర్ఎస్ లీడర్ల అందరి ఇళ్లను బ్లాక్ చేయగలమన్నారు.ఈ విషయంపై శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మాట్లాడారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి రెచ్చగొట్టేలా మాట్లాడుతున్నారని, ఇది బీఆర్ఎస్, గాంధీకి యుద్ధం కాదని వెల్లడించారు. కౌశిక్ రెడ్డి ఇంటికి వస్తానని సవాల్ విసిరి రాలేదని, అందుకే నేను వెళ్లానన్నారు. పార్టీ నాయకులు గుర్తించాలని, కావాలనే ప్రాంతీయ విభేదాలు తీసుకొస్తున్నారన్నారు. ఇలాంటి నాయకులు పార్టీలో ఉంటే మరింత మంది బయటకు వెళ్లే అవకాశం ఉందన్నారు. బీఆర్ఎస్ పార్టీతో పాటు కేసీఆర్ అంటే గౌరవం ఉందన్నారు. వ్యక్తిగతంగా కౌశిక్ రెడ్డి మాట్లాడుతున్నారని, అతనికి, నాకు మాత్రమే యుద్ధమన్నారు.

## కేదార్ నాథ్‌లో చిక్కుకున్న యాత్రికులు

**డెహ్రాడూన్ :** ప్రతికూల వాతావరణం కారణంగా ఉత్తరాఖండ్‌లోని కేదారనాథ్‌లో తెలుగు యాత్రికులు చిక్కుకున్నారు. ఈ నెల 11 నుంచి వారు అక్కడే చిక్కుకుని ఇబ్బందులు పడుతున్నారు. ఏపీ, తెలంగాణ నుంచి సదరన్ ట్రావెల్స్ ద్వారా దాదాపు 18 మంది వెళ్లగా.. కేదార్‌నాథ్ దర్శనం తర్వాత వీరిలో 14 మంది తిరుగుపయనమయ్యారు. నలుగురు మాత్రం అక్కడే చిక్కుకుపోయారు. వర్షాల వల్ల కొండచరియలు విరిగిపడగా కేదార్‌నాథ్ - బద్రీనాథ్ మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి.

దీంతో నిజామాబాద్‌కు చెందిన ఇద్దరు, విజయనగరానికి చెందిన ఇద్దరు యాత్రికులు కేదార్‌నాథ్‌లోనే ఉండిపోయారు. ప్రతికూల వాతావరణం కారణంగా అక్కడ హెలికాప్టర్ సర్వీసులు నిలిపేశారు. ఈ క్రమంలో వర్షాలు, తీవ్ర చలితో ఇబ్బందులు పడుతున్నారు.అటు, కేదార్‌నాథ్‌లో చిక్కుకున్న యాత్రికులతో టీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఫోన్‌లో మాట్లాడారు. సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుస్తామని భరోసా ఇచ్చారు. అధికారులతో మాట్లాడామని.. ధైర్యంగా ఉండాలని చెప్పారు. యాత్రికుల ఇబ్బందులపై కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్‌తో కలిశెట్టి మాట్లాడారు. వారిని రక్షించాలని విజ్ఞప్తి చేశారు. యాత్రికులు పలువురు ప్రాణాపాయ స్థితిలో ఉన్నారని.. వారిని హెలికాప్టర్‌లో తరలించాలని కోరారు.

## వరసిద్ధి వినాయక స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి



**శ్రీకాళహస్తి సెప్టెంబర్ :** శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి బ్రహ్మోత్సవాలు సందర్భంగా శ్రీ కాళహస్తీశ్వర స్వామి వారి ఆలయం తరపున కాణిపాక వినాయక స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించిన శ్రీ కాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి మరియు కుటుంబ సభ్యులు వీరికి పూతలపట్టు శాసనసభ్యులు మురళి మరియు ఆలయ అధికారులు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా బొజ్జల సుదీర్ రెడ్డి మాట్లాడుతూ కాణిపాకం ఆలయాల అభివృద్ధి కొరకు శ్రీకాళహస్తిశ్వరాలయం నుంచి సహాయ సహకారం ఉంటుందని బొజ్జల సుదీర్ రెడ్డి తెలిపారు

## ఏపీ నిట్‌లో ఘనంగా స్వచ్ఛతా పక్వాడ



**తాడేపల్లిగూడెం :** నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్ )లోని ఫిజికల్ ఎడ్యుకేషన్ క్లబ్, ప్రయత్నం క్లబ్, టాస్క్ ఫోర్స్ క్లబ్, బృందావనం క్లబ్ లు సంయుక్తంగా స్వచ్ఛతా పక్వాడ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించాయి. ఏపీ నిట్ ఇన్చార్జ్ డైరెక్టర్ డాక్టర్ బిఎస్.మూర్తి ఆధ్వర్యంలో రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రాంగణంలోని అకడమిక్ భవనాలు, క్యాంటీన్, ఇండోర్ స్టేడియం, నిట్ ముఖద్వారం పరిసరాలలోని ప్లాస్టిక్ వ్యర్థాలను, చెత్తాచెదారాన్ని విద్యార్థులు తొలగించి శుభ్రం చేశారు. ముందుగా పరిపాలనా భవనం నుంచి నిట్ తూర్పు ముఖద్వారం వరకు ప్రదర్శన నిర్వహించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై అవగాహనను కలిగి ఉండాలని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛ భారత్లో భాగంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సాస్ అసిస్టెంట్ లు డాక్టర్ శ్రీనివాస్, సంధ్యారాణి, క్లబ్ కార్యదర్శులు బి.తరుణ్, జగదీష్, మల్లికార్జున్, ఎం.సాయి శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# మర్డర్ కేసు ఛేదన.. మత్తువదలరా-2

కొనసాగింపు సినిమాలకు, ఫ్రాంఛైజీలకు తెలుగు చిత్రసీమ బాగా అలవాటుపడిపోయింది. ఆ కోవలో రూపొందిన చిత్రమే మత్తు వదలరా2. ప్రముఖ సంగీత దర్శకుడు కీరవాణి తనయుడు శ్రీ సింహా కథానాయకుడిగా మత్తు వదలరాతో పరిచయమై మంచి విజయాన్ని సొంతం చేసుకున్నారు. ఆ చిత్రానికి కొనసాగింపుగా అదే బృందం చేసిన ప్రయత్నమే మత్తువదలరా2. డెలివరీ ఏజెంట్స్ ఉద్యోగాలు ఊడటంతో బాబూ మోహన్ (శ్రీసింహా), యేసు (సత్య) ఎన్నో పాట్లు పడి హై ఎమర్జెన్సీ టీమ్‌లో స్పెషల్ ఏజెంట్స్‌గా చేరతారు. కిడ్నాప్ కేసుల్ని ఛేదించి, నిందితుల్ని పట్టుకోవడంలో ఆరితేరిపోతారు. ఆ క్రమంలోనే చేతివాటం ప్రదర్శిస్తూ కొద్ది మొత్తంలో డబ్బు తస్కరిస్తూ ఎవ్వరికీ అనుమానం రాకుండా జాగ్రత్త పడుతుంటారు. ఇలా కొంచెం కొంచెం సంపాదన ఎంత కాలమని, కొడితే కుంభ స్థలాన్ని కొట్టాలని ఓ నిర్ణయానికొస్తారు. ఆ సందర్భంలోనే ఓ కిడ్నాప్ కేసు వస్తుంది. రూ.2 కోట్లు లావాదేవీలతో ముడిపడిన కేస్ అది. ఆ కేసును ఛేదించి, దాంతో సంబంధం ఉన్న రూ.2 కోట్లు సొంతం చేసుకుకోవాలనే వ్యూహంతో రంగంలోకి దిగుతారు. కానీ, అనూహ్యంగా కిడ్నాప్‌నకు గురైన యువతి వీళ్ల కారులోనే శవమై తేలుతుంది. వీళ్లే కిడ్నాప్ చేశారనే రుజువుతో కూడిన ఓ వీడియో కూడా బయటికొస్తుంది. మరింతకీ ఆ హత్య చేసిందెవరు? ఈ కేస్ నుంచి బాబు మోహన్, యేసు బయట పడ్డారా? లేదా? డబ్బు సంపాదించాలనే వీళ్ల కోరిక నెరవేరిందా అన్నదే చిత్ర కథ. కొనసాగింపు చిత్రం అనగానే అంతకుముందు వచ్చిన సినిమాతో పోల్చి చూడటం మొదలవుతుంది. అయితే కథ, కథనాల పరంగా మెరుపులు లేకపోవడం ఈ సినిమాకి ప్రధాన లోపం. తొలి సినిమా తరహాలోనే బాబూ మోహన్, యేసుదాసుకి డబ్బుపై ఆశ పుట్టడం, తస్కరణ కోసం ప్లాన్ చేయడం, తీరా కథ అడ్డం తిరిగి సమస్యల్లో చిక్కుకోవడం, వాటినుంచి బయట పడేందుకు పడే పాట్లు, ఆ పాట్లు పుట్టించే హాస్యం. ఇదే మత్తువదలరా2 కూడా. తొలి సినిమాలోని 'ఓరి నా...' సీరియల్ ఇందులోనూ కొనసాగుతుంది. కాకపోతే, ఈసారి రచనలో బలం లేకపోవడంతో తొలి సినిమా స్థాయిలో సహజంగా, ఆ మోతాదులో హాస్యం పండదు. డెలివరీ ఏజెంట్స్ కాస్త స్పెషల్ ఏజెంట్స్ ఎలా అయ్యారో, వాళ్ల తస్కరణ ఈసారి ఎలా సాగుతుందో చూపిస్తూ సినిమాని మొదలుపెట్టాడు దర్శకుడు. ఆ సన్నివేశాలన్నీ నవ్వుల్ని పంచుతాయి. రూ.2 కోట్లతో ముడిపడిన కిడ్నాప్ వ్యవహారం నుంచే కథలో డ్రామా మొదలవుతుంది. ఊహించని విధంగా ఆ కిడ్నాప్ కేసు ప్రధాన పాత్రధారుల మెడకు చుట్టుకోవడం, దాన్నుంచి వాళ్లు బయట పడేందుకు చేసే ప్రయత్నాలు ఆకట్టుకుంటాయి. విరామ సన్నివేశాలు కథకి మంచి మలుపునిస్తూ ద్వితీయార్ధంపై ఆసక్తిని పెంచుతాయి. హత్య కేసు నుంచి ఆ ఇద్దరూ ఎలా బయట పడతారన్నది ద్వితీయార్ధంలో కీలకంగా మారుతుంది. తాము ఆ కేసులో ఎలా ఫ్రేమ్ అయ్యామో ప్రధాన పాత్రధారులు కనుక్కుంటూ, అసలు సూత్రధారులెవ్వరో కనిపెట్టే క్రమం సినిమాని ఓ ఇన్వెస్టిగేషన్ డ్రామాగా మార్చేసింది. ఆ క్రమంలో కామెడీ మోతాదు తగ్గిపోయినట్టు అనిపిస్తుంది. మొత్తంగా వన్ లైనర్స్‌తో కూడిన పంచ్‌లు, సత్య చేసే అల్లరి, ట్రెండీ డైలాగ్స్, అగ్ర తారల సినిమాలకి సంబంధించిన రెఫరెన్సులు సినిమాని సందడిగా మార్చేశాయి. ఈ తరహా చిత్రాల్లో చమత్కారాన్ని ఆస్వాదించాలి కానీ, తర్కం గురించి ఆలోచించకూడదు.కాల భైరవ సంగీతం చిత్రానికి ప్రధాన బలం. కెమెరా, ఎడిటింగ్ విభాగాలూ చక్కటి పనితీరుని కనబరిచాయి. దర్శకుడు రితేష్ రాణా మార్క్ సంభాషణలు నవ్విస్తాయి. కథనం పరంగానే పెద్దగా ప్రభావం చూపించలేకపోయారు. నిర్మాణం ఉన్నతంగా ఉంది.

## కరణ్ సలహాతో తెలుగులోకి జాన్వీ ఎంట్రీ



శ్రీదేవి కుమార్తెగా ఇండస్ట్రీకి వచ్చిన జాన్వీకపూర్ వైవిధ్యమైన కథలు ఎంచుకుంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. బాలీవుడ్‌లో వరుస సినిమాలు చేస్తూనే టాలీవుడ్‌లో స్టార్ హీరోల సరసన అవకాశాలు అందుకున్నారు. అయితే ఈ అమ్మడు టాలీవుడ్‌కు ఎంట్రీ ఇవ్వడం వెనక ఓ స్టార్ దర్శకనిర్మాత ఉన్నట్లు తెలుస్తోంది. బాలీవుడ్‌లో ఎంతో మంది నటీనటులు వారి కెరీర్ గురించి కరణ్ జోహార్ సలహాలు తీసుకుంటూ ఉంటారని టాక్. అలానే జాన్వీకి కూడా కరణ్ ఓ సూచన చేశారట. బీటౌన్‌లో తొలి అవకాశం అందుకున్న తర్వాత జాన్వీ తమిళ, తెలుగులో ఛాన్స్‌లు వచ్చాయని దీంతో ఆమె కోలీవుడ్.. టాలీవుడ్‌లలో దేన్ని ఎంచుకోవాలో కరణ్‌ను సలహా కోరినట్లు సమాచారం. ఎన్టీఆర్ సినిమాతో టాలీవుడ్‌కు ఎంట్రీ ఇస్తే తెలుగులో మంచి ఛాన్స్‌లు వస్తాయని కరణ్ ఆమెతో చెప్పారట. దీంతో జాన్వీ వెంటనే 'దేవర'ను ఓకే చేసేశారు. కరణ్ సలహా ఈ భామకు కలిసొచ్చినట్లే ఇక్కడ స్టార్ హీరో సినిమాల్లో అవకాశాలు అందుకుంటున్నారు. ఎన్టీఆర్‌తో సినిమా చేస్తుండగానే మెగా హీరో రామ్ చరణ్ సరసన ఛాన్స్ కొట్టేశారు. నానితో కూడా ఓ చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు వార్తల వస్తున్నాయి. బీటౌన్‌లో జాన్వీ ఇప్పటి వరకు చిన్న హీరోల సినిమాల్లోనే నటించారు. కానీ, తెలుగులో మాత్రం తొలి సినిమానే ఎన్టీఆర్‌తో ఆడిపాడ నున్నారు. బాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్స్‌కు పోటీ ఇవ్వలేని జాన్వీ.. ఇక్కడ మాత్రం టాప్ లిస్ట్ హీరోయిన్స్‌కు గట్టిపోటీ ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. 'దేవర'లో ఇప్పటి వరకు రిలీజైన పాటల్లో జాన్వీ అందానికి, డ్యాన్స్‌కు ఆడియన్స్ ఫిదా అవుతున్నారు. తాజాగా రిలీజైన 'దావుదీ..' సాంగ్‌లో ఎన్టీఆర్‌తో సమానంగా డ్యాన్స్ వేసిందని ప్రేక్షకులు ప్రశంసిస్తున్నారు. దీంతో ఈ సినిమా విడుదలయ్యాక జాన్వీ మరిన్ని అవకాశాలు అందుకోవడం ఖాయమని వారు భావిస్తున్నారు.

## డబ్బింగ్‌లో చెప్పి..డైలాగ్ నడిపించా

**- ఛత్రపతి చిత్రీకరణపై ప్రభాస్**



పాన్ ఇండియా స్టార్‌గా వరుస సినిమాలతో అలరిస్తున్నారు ప్రభాస్. ఇటీవల ఆయన నటించిన 'కల్కి 2898 ఏడీ' బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. ప్రభాస్ కటౌట్‌ను సరిగ్గా వాడుకున్న దర్శకుల్లో ఎస్.ఎస్.రాజమౌళి ఒకరు. వీరి కాంబినేషన్‌లో వచ్చిన 'ఛత్రపతి' మంచి విజయాన్ని అందుకుంది. ఇక 'బాహుబలి' సినిమాల గురించి, ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ప్రభాస్, రాజమౌళి కాంబినేషన్‌లో వచ్చిన 'ఛత్రపతి' చిత్రీకరణలోనూ ఇలాంటి సంఘటనే చోటు చేసుకుంది. బాజీరావును చంపేసిన తర్వాత ప్రభాస్ అతడి శవాన్ని ఈడ్చుకెళ్లి రాజకీయ నాయకుడైన అప్పలనాయుడు (కోట శ్రీనివాసరావు)కు వార్నింగ్ ఇస్తాడు. ఆ తర్వాత అక్కడి నుంచి బయటకు వచ్చి ప్రజల కోసం పోరాటం చేస్తానని చెబుతాడు. అయితే, అప్పుడు సెట్‌లో ప్రభాస్ డైలాగ్‌లే చెప్పలేదట. కేవలం పెదవులు మాత్రమే కదిపారట. ఇంటర్వెల్ షాట్‌లో జనాన్ని ఉద్దేశించి మాట్లాడాలి. ఒకపక్క వర్షం. పైగా చలి. రాజమౌళి దగ్గరకు వెళ్లి 'డార్లింగ్ డైలాగ్ గట్టిగా చెప్పలేను. సైలెంట్‌గా చెబుతాను' అని అనడంతో జక్కన్న కూడా ఓకే అన్నారు. ఆ షాట్‌లో కేవలం పెదాలు కదిపానంతే. అక్కడున్న వాళ్లకు నేను ఏ చేస్తున్నానో అర్థం కాలేదు. షాట్ ఓకే అయిపోయింది. జనం ఉంటే ఎందుకో సైలెంట్ అయిపోతా. 'మిస్టర్ పర్‌ఫెక్ట్' చేస్తున్నప్పుడు కూడా విశ్వనాథ్‌గారు సెట్‌లో ఉండగా ఇలాగే సైలెంట్‌గా డైలాగ్‌లు చెప్పేవాడిని. ఆయన పిలిచి 'ఇలా అయితే ఎలా? ఓపెన్‌గా డైలాగ్ చెప్పాలి. మరీ అంత సిగ్గుపడితే ఎలా?' అన్నారు. నాతో పనిచేసిన దర్శకులు అందరూ రాజమౌళిని తిట్టుకుంటారు. 'ఆయన వల్లే నువ్వు ఇలా చెబుతున్నావు'(నవ్వులు) అని అనేవారు' అంటూ ప్రభాస్ ఓ సందర్భంలో చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ప్రభాస్ వరుస సినిమాలతో అలరిస్తున్నారు. మారుతీ దర్శకత్వంలో 'ది రాజా సాబ్' శరవేగంగా చిత్రీకరణ జరుపుకొంటోంది. హారర్, థ్రిల్లర్ అంశాలను మేళవించి దీన్ని తీర్చిదిద్దుతున్నారు. హను రాఘవపూడి దర్శకత్వంలో ఓ పీరియాడిక్ యాక్షన్ డ్రామాలో నటిస్తున్నారు. ఇందులో ప్రభాస్ సైనికుడిగా కనిపించనున్నారు. 1940 దశకంలో జరిగే కథ అని కాన్సెప్ట్ పోస్టర్ చూస్తే అర్థమవుతోంది. ఇమాన్వీ ఎస్మాయిల్ కథానాయిక. ఇటీవల చిత్రీకరణ మొదలైంది. దీంతో పాటు 'కల్కి2', 'సలార్2' చేయాల్సి ఉంది. మంచు విష్ణు 'కన్నప్ప'లోనూ అతిథి పాత్రలో ప్రభాస్ మెరవనున్నారు.



## హాలీవుడ్ ఈవెంట్‌లో దేవర ప్రదర్శన

**- అభిమానుల్లో జోష్ పెంచిన వార్త**

ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'దేవర'భారీ అంచనాల మధ్య 27న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకురానుంది. తాజాగా దీనికి సంబంధించిన ఓ వార్త అభిమానుల్లో జోష్ నింపుతోంది. హాలీవుడ్‌లో జరగనున్న ఓ ఈవెంట్లో 'దేవర'ను ప్రదర్శించనున్నారు. కాలిఫోర్నియాలోని లాస్ ఏంజెలిస్‌లో జరగనున్న అతిపెద్ద జానర్ ఫిల్మ్ ఫెస్టివల్ 'బియాండ్ ఫెస్ట్'లో 'దేవర'ను ప్రదర్శించనున్నారు. సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 9 వరకు ఈ ఈవెంట్ జరగనుంది. సెప్టెంబర్ 26 సాయంత్రం ఈజిప్టియన్ థియేటర్‌లో ఈ సినిమాను హాలీవుడ్ ప్రేక్షకులు, ప్రముఖులు దీన్ని వీక్షించనున్నారు. దీనికోసం ఎన్టీఆర్ సెప్టెంబర్ 25న అమెరికా వెళ్లనున్నారని సినీవర్గాలు తెలిపాయి. ఈ విషయం తెలిసిన అభిమానులు తెగ సంబరపడుతున్నారు. తాజాగా దీని ట్రైలర్ రిలీజ్ ఈవెంట్‌లో పాల్గొన్న ఎన్టీఆర్ సినిమాపై అంచనాలు పెంచేశారు. 'దేవర' విజువల్స్ అద్భుతంగా ఉంటాయన్నారు. చివరి 40 నిమిషాల సినిమా విశేషంగా ఆకట్టుకుంటుందని తెలిపారు. ఈ సినిమాతో జాన్వీ కపూర్ టాలీవుడ్‌లోకి వస్తున్నారు. సైఫ్ అలీఖాన్ కీలకపాత్రలో కనిపించనున్నారు. యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతోన్న ఈ సినిమా ప్రీసేల్ బుకింగ్స్‌లోనే పలు రికార్డులు సొంతం చేసుకుంది. నార్త్ అమెరికన్ బాక్సాఫీస్‌లో అత్యంత వేగంగా టికెట్ల ప్రీసేల్ ద్వారానే వన్ మిలియన్ డాలర్ల మార్క్‌ను చేరిన సినిమాగా 'దేవర' నిలిచింది. ట్రైలర్ కూడా రిలీజ్ కాకముందే ఈ ఘనత సాధించిన మొదటి భారతీయ చిత్రంగా రికార్డు నెలకొల్పింది. తాజాగా విడుదలైన ఈ ట్రైలర్ కూడా మంచి ప్రేక్షకాదరణను సొంతం చేసుకుంది.

# హైదరాబాద్ సహా 4 జిల్లాలకు 'హైరిస్క్ అలర్ట్'

సూర్యాపేట, ఖమ్మం జిల్లో డెంగ్యూ, చికున్ గున్యా కేసులు విపరీతంగా పెరిగే అవకాశాలున్నాయని హెచ్చరించింది. ఈ నాలుగు జిల్లాలు.. మొన్నటి భారీ వర్షాలకు ఎక్కువగా ప్రభావితం కావటంతో వైరల్ ఫీవర్లు, సీజనల్ వ్యాధులతో పాటు డెంగ్యూ, చికున్ గున్యా కేసులు గణనీయంగా పెరిగే అవకాశం ఉందని టీఎస్హెచ్ఏ అంచనా వేసింది. ఈ జిల్లాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వ్యాధులు ప్రభలకుండా ఉండేలా పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత కూడా పాటించాలని సూచించింది. అయితే టీఎస్హెచ్ఏ పరిశీలన ప్రకారం రాష్ట్రంలో డెంగ్యూ కేసులు పెరుగుతున్నప్పటికీ చికున్‌గున్యా కేసుల వ్యాప్తి ఎక్కువగా ఉందని తేలింది. ఫ్లూ ఏ, రెస్పిరేటరీ సిన్సిటియల్ వైరస్ (ఆర్ఎస్వీ), ఎంటెరిక్ ఫీవర్ వంటి ఇతర వైరల్ ఇన్‌ఫెక్షన్లు కూడా విపరీతంగా నమోదవుతున్నట్టు తెలుస్తోంది.రాష్ట్ర ఆరోగ్య శాఖ నుంచి వచ్చిన డేటా ప్రకారం డెంగ్యూ కేసుల్లో గణనీయమైన పెరుగుదలను గుర్తించారు. ఆగస్టు 23ల తేదీన 4459 కేసులుండగా ఆగస్టు 30 నాటికి ఆ సంఖ్య 6242 కి చేరుకుంది. ఇందులో ప్రధానంగా హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరితో పాటు ఖమ్మంలోని చాలా ప్రాంతాల్లో అత్యధిక కేసులు నమోదైనట్టు తెలుస్తోంది. అయితే హైదరాబాద్‌లోని కొందరు చికున్‌గున్యాను డెంగ్యూ అని తప్పుగా భావిస్తూ అనవసరమైన ఆందోళనకు గురవుతున్నట్టుగా పలువురు వైద్యులు చెప్తున్నారు. దానికి కారణం రెండు వ్యాధుల్లోనూ అధిక జ్వరం, కీళ్ల నొప్పులు, దద్దుర్లు వంటి లక్షణాలు ఉండటమే కారణమని భావిస్తున్నారు. దీంతో ఎలాంటి టెస్టులు లేకుండా స్వయంగా నిర్ధారించుకోవటమే కాకుండా లక్షణాల ఆధారంగా స్వీయ చికిత్స కూడా చేసుకుంటున్నారు. ఫలితంగా కొందరిలో సమస్యలు జటిలమవుతున్నాయని వైద్యులు పేర్కొంటున్నారు. హైదరాబాద్‌లో ముఖ్యంగా చిన్నారుల్లో డెంగ్యూ, చికున్‌గున్యా కేసులు పెరుగుతున్నట్టు నివేదికలు చెప్తున్నాయి. నగరంలోని ఆసుపత్రుల నివేదికల ప్రకారం దాదాపు 20 శాతం మంది రోగులు ఆస్పత్రుల్లో చేరుతున్నట్టు తెలుస్తోంది. అయితే వీరిలో ఎక్కువ మంది పిల్లలే ఉంటుండటం గమనార్హం. మిగిలిన 80 శాతం మంది ప్రాథమిక చికిత్సతో ఇంట్లోనే కోలుకుంటున్నారు. మరోవైపు వైద్యులు, ప్రజల్లో ఈ వ్యాధుల పట్ల పెరిగిన అవగాహన, ముందస్తుగా గుర్తించడంతో పాటు ప్రభుత్వం తీసుకున్న సమర్థవంతమైన నివారణ చర్యలతో డెంగ్యూ సోకినప్పటికీ మరణాల సంఖ్య చాలా తక్కువగా ఉంటుందని వైద్యులు చెప్తున్నారు. డెంగ్యూ లాంటి వ్యాధులను నివారించాలంటే అలాంటి చర్యలు ఇంటి నుంచే మొదలవుతాయని టీఎస్హెచ్ఏ తెలిపింది. డెంగ్యూ, చికున్‌గున్యా రెండింటి ప్రమాదాన్ని తగ్గించడానికి ఖాళీ నీటి పాత్రలు, కాలువలను శుభ్రపరచడం, దోమలను నివారించే చర్యలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

# తెరపైకి మళ్లీ తెలంగాణ, ఆంధ్రా సెంటిమెంట్

దాడి చేశారు. ఈ దాడిలో ఇంటి కిటికీ అద్దాలు ధ్వంసమయ్యాయి. మరోవైపు ఈ దాడి సమయంలో కౌశిక్ రెడ్డి ప్రాంతీయ విభేదాలు రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతున్నాడంటూ అరికెపూడి గాంధీ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. తీవ్రమైన పదజాలంతో కౌశిక్ రెడ్డిని దూషించారు. గాంధీకి మద్దతుగా దానం నాగేందర్, ప్రకాష్ గౌడ్ లాంటి జంపింగ్ ఎమ్మెల్యేలు మద్దతు ప్రకటిస్తూ కౌశిక్ రెడ్డిపై మాటల దాడికి దిగారు. దీంతో కౌశిక్ రెడ్డి తన విమర్శల్లో డోసు పెంచారు. దాడికి ప్రతిదాడి ఉంటుందని హెచ్చరించారు. బతకటానికి వచ్చిన ఆంధ్రా వ్యక్తివి మళ్లీ ఆంధ్రాకు పారిపోయే విధంగా ప్రతిదాడి చేస్తానంటూ హెచ్చరించారు. తనను శేరిలింగంపల్లి నుంచి వెళ్లిపోవాలి చెప్పటానికి ఇది గాంధీ అయ్యా జాగీరేం కాదని తన అయ్య జాగీరని, తానూ తెలంగాణ బిడ్డనని, ఆంధ్రా వ్యక్తి, కృష్ణా జిల్లాను విడిచిపెట్టి బతకడానికి వచ్చింది గాంధీ అంటూ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. దీంతో మరోసారి తెలంగాణ, ఆంధ్రా సెంటిమెంట్ తెరపైకి వచ్చింది. దీంతో తెలంగాణ రాజకీయాల్లో మరోసారి ప్రాంతీయ విభేదాలు తలెత్తే ప్రమాదముందని పలువురు నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# నా బలం 100 రెట్లు పెరిగింది

అడుగడుగునా ఆదరించాడు. నేను సత్యవంతుడు కాబట్టి దేవుడు నన్ను ఆదరించాడు. ఇదే నిజం. కాబట్టి దేవుడు నన్ను కాపాడాడు. నా కోసం దేవాలయాలు, మసీదులు, గురుద్వారాలలో ప్రార్ధనలు చేసిన వారందరికీ ధన్యవాదాలు. బీజేపీ జైలులో నా ధైర్యాన్ని విచ్ఛిన్నం చేయలేకపోయింది." అని తెలిపారు.

### - 100రెట్లు పెరిగింది

ఇంకా ఆయన మాట్లాడుతూ 'ఈరోజు నేను జైలు నుంచి బయటకు వచ్చాను. నా ధైర్యం వంద రెట్లు పెరిగింది. నా బలం వంద రెట్లు పెరిగింది. వారి జైలులోని మందపాటి గోడలు కేజ్రీవాల్ ధైర్యాన్ని బలహీనపరచలేవు. ఈ రోజు వరకు దేవుడు నాకు మార్గాన్ని చూపినట్లే, భవిష్యత్తులో కూడా నాకు సరైన మార్గం చూపాలని నేను దేవుడిని ప్రార్థిస్తున్నాను. దేశానికి సేవ చేస్తూనే ఉంటాను' అని అన్నారు. దేశాభివృద్ధిని అడ్డుకుంటున్న దేశ వ్యతిరేక శక్తులు, దేశాన్ని విభజించేందుకు ప్రయత్నిస్తున్నాయి, దేశాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. నా జీవితమంతా వారిపై పోరాడాను. భవిష్యత్తులో కూడా ఇలాగే పోరాడుతూనే ఉంటానని అరవింద్ కేజ్రీవాల్ అన్నారు.

### ఆర్నెల్ల తర్వాత బయటకు

ఢిల్లీ లిక్కర్ స్కామ్ వ్యవహారంలో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్ అయ్యారు. ఈ రోజు సీబీఐ కేసుపై సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. దీంతో దాదాపు ఆరు నెలల తర్వాత ఆయన జైలు నుంచి శుక్రవారం సాయంత్రం రిలీజ్ అయ్యారు. మార్చి 21న కేజ్రీవాల్‌ను ఈడీ అరెస్ట్ చేసింది. పది రోజుల విచారణ అనంతరం ఏప్రిల్ 1న తీహార్ జైలుకు తరలించారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారం కోసం మే 10న 21 రోజుల పాటు బెయిల్ పై విడుదలయ్యారు. మరో 51 రోజుల పాటు తర్వాత జైలు నుంచి ఇప్పుడే విడుదలయ్యారు. కేజ్రీవాల్ 177 రోజులు జైలులో గడిపారు. ఎన్నికల సందర్భంగా 21 రోజులను తగ్గిస్తే కేజ్రీవాల్ మొత్తం 156 రోజులు జైలులోనే ఉన్నట్లు. సీఎంకు బెయిల్ మంజూరు చేసిన న్యాయస్థానం కేజ్రీవాల్ అరెస్టు అక్రమం కాదని ఈ సందర్భంగా సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. అయితే, నేరం రుజువు కాకుండా న్యాయ ప్రక్రియలో సుదీర్ఘ కాలం పాటు జైలులో ఉంచడం అంటే వ్యక్తి స్వేచ్ఛను హరించినట్లేనని బెయిల్ మంజూరు చేసిన న్యాయమూర్తి జస్టిస్ భుయాన్ అన్నారు.

# నిబంధనలు లేకుండా సాయం చేయండి

రిటైనింగ్ వాల్ నిర్మిస్తే వరద సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని చెప్పారు. ఈ భేటీలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ రఘురాంరెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సీఎస్ శాంతికుమారి పాల్గొన్నారు.

### ఖమ్మంలో కేంద్ర బృందం పర్యటన

కాగా, రాష్ట్రంలో ఇటీవల కురిసిన వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ సలహాదారు కల్నల్ కేపీ సింగ్ నేతృత్వంలోని ఆరుగురు సభ్యుల బృందం ఖమ్మం జిల్లాలో పర్యటించింది. ఖమ్మం నగరంతో పాటు వరద ప్రభావిత ప్రాంతాల్లో రెండు బృందాలుగా వీడి సభ్యులు పర్యటించి నష్టం అంచనా వేశారు. ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి, కాల్వొడ్డు, బొక్కలగడ్డ, ప్రకాష్ నగర్, మోతీ నగర్‌లోని రాజీవ్ గృహకల్పలో ఓ బృందం పర్యటించింది. అటు, రెండో బృందం నగరంలోని దానవాయిగూడెం, తల్లంపాడు - తెల్దారుపల్లి, ఖమ్మం రూరల్ మండలంలోని తనగంపాడు, ప్రకాష్ నగర్‌లో పర్యటించి వరద నష్టాన్ని అంచనా వేసింది. వరద కారణంగా కోతకు గురైన పొలాలు, ఇసుక మేటలు వేసిన పొలాలను కేంద్ర బృందం పరిశీలించింది. వరద నష్టంపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు.

### వరద నష్టం ఎంతంటే.?

ఇప్పటి వరకు వివిధ శాఖల నుంచి అందిన సమగ్ర అంచనాల ప్రకారం రూ.10,032 కోట్ల నష్టం వాటిల్లిందని రేవంత్ రెడ్డి అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో రహదారులు పూర్తిగా దెబ్బతినగా దాదాపు దీని నష్టం రూ.2 వేల కోట్లకుపైగానే ఉంటుందని అధికారులు తెలిపారు. వంతెనల ధ్వంసంతో మరో రూ.700 కోట్ల నష్టం జరిగిందని పేర్కొన్నారు. పంచాయతీ రోడ్లు, మిషన్ భగీరథ పైపులైన్ల పునరుద్ధరణకు దాదాపు రూ.200 కోట్లు అవసరం అవుతాయని అధికారులు లెక్కగడుతున్నారు.
వరదల కారణంగా ట్రాన్స్‌కోకు భారీ నష్టం వాటిల్లిందని అన్నారు. అటు, విద్యుత్ స్తంభాలు, సబ్ స్టేషన్ల రిపేర్ల కోసం దాదాపు రూ.150 కోట్లకు పైగానే నిధులు అవసరం అవుతాయన్నారు. అటు, ఏపీ సీఎం చంద్రబాబుతోనూ కేంద్ర బృంద సభ్యులు గురువారం భేటీ అయ్యారు. ఎన్టీఆర్, కృష్ణా, బాపట్ల, గుంటూరు జిల్లాల్లో పర్యటించిన బృంద సభ్యులు వరద నష్టంపై అంచనా వేశారు. వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని సీఎం చంద్రబాబు కేంద్ర బృందాన్ని కోరారు. వరదల వల్ల ప్రాథమికంగా రూ.6,882 కోట్ల మేర నష్టం వాటిల్లిందని కేంద్రానికి ఇటీవల నివేదిక అందించారు.

# వరదల్లో నష్టపోయిన ప్రతి ఒక్కరికి సాయం

అందిచనున్నారు. ఎన్యుమరేషన్ లో రీ వెరిఫికేషన్ జరిపి ప్రతి బాధితుడికి జరిగిన నష్టాన్ని సేకరిస్తున్నామని అధికారులు సీఎంకు వివరించారు. ఈ సమీక్షలో మంత్రులు వంగలపూడి అనిత, పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, పి. నారాయణ, నాదెండ్ల మనోహర్ తో పాటు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# హైడ్రా తీరుపై హైకోర్టు అసంతృప్తి

జీహెచ్ఎంసీ చట్టాన్ని కాదని హైడ్రాకు విశేష అధికారాలు ఎలా ఇస్తారని పిటిషనర్ వాదించారు. కాబట్టి, హైడ్రా చట్టబద్ధతను రద్దు చేయాలని కోరారు. దీంతో హైకోర్టు ధర్మాసనం ఇందులో కౌంటర్ దాఖలు చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణను రెండు వారాలకు హైకోర్టు వాయిదా వేసింది. ఈ సందర్భంగా హైడ్రా వ్యవహార తీరుపై హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా, వివరణలు తీసుకోకుండా నిర్మాణాలు ఎలా కూల్చివేస్తున్నారని హైడ్రాను హైకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది. జీవో 99పై వివరణ ఇవ్వాలంటూ తెలంగాణ ప్రభుత్వానికి ఆదేశాలు ఇచ్చింది. ఎలాంటి నోటీసు ఇవ్వకుండా అమీన్‌పూర్‌లో ఈ నెల 3న షెడ్లు కూల్చివేశారని పిటిషనర్ కోర్టుకు తెలిపారు. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఉన్నప్పటికీ ఆ నిర్మాణాన్ని కూల్చి వేశారని చెప్పారు. దీంతో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ పిటిషన్ ను రెండు వారాలకు హైకోర్టు వాయిదా వేసింది.కాగా హైదరాబాద్ నగరం పరిధిలోని చెరువులు, కుంటలు, నాలాలను ఆక్రమించి నిర్మించిన కట్టడాలను హైడ్రా అధికారులు నిర్దాక్షిణ్యంగా కూల్చేస్తున్నారు. అయితే అక్రమంగా నిర్మాణాలు చేపట్టింది సామాన్యులా సెలెబ్రిటీలా రాజకీయ నేతలా అన్నది ఏదీ చూడకుండా అక్రమ కట్టడమైతే చాలు బుల్డోజర్లు పురామాయించి నేలమట్టం చేయటమే పనిగా పెట్టుకుంది. దీంతో ఇప్పటికే పలువురు రాజకీయ, సినీ ప్రముఖులకు హైడ్రా నోటీసులు జారీ చేయగా పలువురు హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. పలువురు రాజకీయ నేతలు తమ కట్టడాలను కూల్చకుండా స్టే విధించాలంటూ హైకోర్టు ఆదేశించారు. ఈ పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు నిబంధనల ప్రకారం ముందుకు వెళ్లాలంటూ ఆదేశాలు ఇచ్చింది. అదే సమయంలో ఏళ్ల కింద నిర్మించిన కట్టడాలను ఇప్పుడెందుకు కూల్చేస్తున్నారంటూ ప్రశ్నించింది. అప్పుడు ప్రభుత్వమే అనుమతులు ఇచ్చి ఇప్పుడు మళ్లీ ప్రభుత్వమే ఎలా కూల్చేస్తుందంటూ ప్రశ్నించింది. మరోవైపు పలు ప్రాంతాల్లో నివాస గృహాలను కూల్చేస్తుండగా స్థానికుల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. తాము కష్టపడి స్థలాలు కొనుక్కుని, ఇండ్లు కట్టుకుంటే ఇప్పుడొచ్చి కూల్చేస్తామంటే ఒప్పుకోమంటూ ఆందోళనకు దిగారు. ఈ క్రమంలోనే హైడ్రా క్లారిటీ ఇచ్చింది. నివాసం ఉంటున్న ఇండ్లను కూల్చివేయమని కేవలం నిర్మాణంలో ఉన్న కట్టడాలను, వాణిజ్య నిర్మాణాలను మాత్రమే కూల్చేస్తామంటూ హైడ్రా మరో మలుపు తీసుకుంది. కాగా ఇప్పుడు హైడ్రాను రద్దు చేయాలంటూ పిటిషన్ దాఖలు కావటంతో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

## అరెకపూడి గాంధీకి బందోబస్తు

# ఇచ్చి మాపై దాడులు చేయించారు

సన్నాయి నొక్కులు నొక్కుతున్నరు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఉందా? ఖమ్మంలో మా మీద దాడి చేస్తే పది రోజులైనా గుండాల మీద కేసులు పెట్టలేదు. ఫిర్యాదు చేయడానికి వెళ్తే అరెస్టులు చేస్తరా? గంటల పాటు తిప్పి మహబూబ్ నగర్ అటవీ ప్రాంతానికి తీసుకువెళ్లారు. మమ్మల్ని అరెస్టులు చేస్తారు, హత్యాయత్నం చేసిన అరికపూడి గాంధీని, అనుచరులను బందోబస్తు మధ్య ఇంటికి పంపుతారా?మాకు నీళ్లు కూడా ఇవ్వకుండా గంటల పాటు తిప్పి, దాడులు చేసిన వాళ్లను పోలీసు స్టేషన్ లో కూర్చోబెట్టి బిర్యానీలు తినిపించారు. రాచ మర్యాదలు చేశారు. నిన్న జరిగిన దాడికి కర్త, కర్మ, క్రియ అంతా రేవంత్ రెడ్డి. రేవంత్ డైరెక్షన్ లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి జరిగింది. తెలంగాణ రాష్ట్ర ఖ్యాతిని పాడుచేయొద్దని, పోలీసుల గౌరవాన్ని తగ్గించవద్దని మేము సంయమనం పాటించాం. మా పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులు, కార్యకర్తలను నిన్న సాయంత్రం నుంచి ఎక్కడిక్కడ హౌజ్ అరెస్టులు చేస్తున్నారు. ఫోన్లు చేసి పోలీసు స్టేషన్లకు రావాలని భయభ్రాంతులకు గురి చేస్తున్నరు. ఇంత దుర్మార్గమా..? నీ హౌజ్ అరెస్టులతో మా ఆత్మ విశ్వాసం పెరుగుతుందే తప్ప తరగదు. ఎమర్జెన్సీ కన్నా దారుణంగా రాష్ట్ర పరిస్థితులు తయారయ్యాయి. విత్తొకటి నాటితే మొక్కొక్కటి మొలుస్తుందా. పైన సక్కగ వుండాల్సిన నీకే వక్ర బుద్ధి ఉంటే కింది స్థాయిలో సక్కగా ఉంటారా ? తన అసభ్య, సంస్కార హీనమైన భాషను మార్చుకోకుండా యూ ట్యూబ్ చానళ్లకు నీతులు చెబుతున్నాడు. ముందు నువ్వు సక్కగా మాట్లాడితే అందరూ సక్కగా అవుతారు, యదా రాజ తథా ప్రజ అన్నట్లు ఉంది. కోమటి రెడ్డి రెచ్చగొట్టే విధంగా మాట్లాడారు. బీఆర్ఎస్ కార్యకర్తలను కొట్టాలని చెప్పడం దారుణం. తొమ్మిది నెలల్లో పాలన పై కాకుండా పైసల పై దృష్టి పెట్టడం వల్లే శాంతి భద్రతలు పాతాళానికి పోయాయి."హైడ్రాతో హైడ్రామా చేస్తున్నారు, వరద బాధితులకు సాయం చేయకుండా మీ మీద దాడి చేయించాడు. రైతు బంధు గురించి అడిగితే కాళేశ్వరం ప్రాజెక్టు అంటడు. డ్రామాలు కట్టిపెట్టు, ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయి. ఖమ్మం, హైదరాబాద్ లో మిమ్మల్ని మీరు రాళ్లతో కొట్టవచ్చు. మీరు విసిరే రాళ్లే అధికారంలోకి బిఆర్ఎస్ రావడానికి పునాది రాళ్లు అవుతాయి జాగ్రత్త. 16వ ఆర్థిక సంఘం గురించి మీరు తప్పుడు లెక్కలు చెబితే, మేము బాధ్యతాయుతంగా బలమైన వాదనను వినిపించాం. నీటి ప్రాజెక్టులకు, మిషన్ భగీరథకు, రాష్ట్ర అభివృద్ధికి నిధులు కావాలని కోరాం. రాజకీయం కాదు, రాష్ట్రం ముఖ్యమని భావించి వాస్తవాలు లెక్కల రూపంలో చెప్పాం. 16వ ఆర్థిక సంఘాన్ని సాయం కోరాం. ఆంధ్రా నాయకుల మీద రేవంత్ రెడ్డి కపట ప్రేమ వలకబోస్తున్నారు. చిన్న జీయర్ గారిని, యాదాద్రిని నిర్మాణానికి ప్లాన్ ఇచ్చిన ఆనంద సాయిని ఆంధ్రోడు అన్నడు రేవంత్ రెడ్డి. డిఫెన్స్ లో ఉన్న ప్రతిసారి కొత్త డ్రామా చేస్తున్నడు. కేసీఆర్ గారు అన్ని వర్గాల ప్రజలను కడుపులో పెట్టుకున్నడు. పీఏసీకి ఎన్నిక జరిగిందని రేవంత్ రెడ్డి చెప్పడం హాస్యాస్పదం. ఎలక్షన్ కాదు, సెలక్షన్ ద్వారా జరిగింది" అని హరీశ్ రావు మాట్లాడారు.

# ఏలేరుకి వరద చంద్రబాబు వల్లనే

రిజర్వాయర్ వరద నీటి నిర్వహణ విషయంలో ఏపీ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహించిందని జగన్ ఆరోపించారు. రాష్ట్రంలో భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ నుంచి సమాచారం ఉండగా అయినా అధికారులు పట్టించుకోలేదని అన్నారు. వాతావరణ విభాగం నుంచి ఆగష్టు 31వ తేదీనే ముందస్తు సమాచారం ఉందని అన్నారు. అప్పుడే కలెక్టర్లతో రివ్యూ చేసి ప్రజలను అప్రమత్తం చేసి ఉంటే ఈ నష్టం జరిగి ఉండేది కాదని అన్నారు. అసలు ఏలేరు జలాశయానికి వచ్చే ఇన్ ఫ్లోను ఎందుకు మేనేజ్ చేయలేకపోయారని జగన్ ప్రశ్నించారు. దీన్ని బట్టి ఇది బాధ్యత లేని ప్రభుత్వం అని అర్థం అవుతూందని అన్నారు. ఇవి కూడా పూర్తిగా మ్యాన్ మేడ్ ఫ్లడ్స్ అని జగన్ అభివర్ణించారు.

### వైఎస్ హాయాంలోనే

ఏలేరుకు ఆధునీకరణ పనులను 2008లో నిధులు కేటాయించి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారని గుర్తు చేశారు. ఆయన తర్వాత ఆ కార్యక్రమాన్ని ఎవరూ పట్టించుకోలేదని జగన్ విమర్శించారు. 2014లో చంద్రబాబు సీఎం అయ్యాక, అంచనాలు పెంచారు కానీ పనులు మాత్రం చేయలేదని అన్నారు. తమ హయాంలో ఏటా వర్షాలు పడి జలాశయాలు నిండుగా ఉండడం వల్ల కాలువ ఆధునీకరణ పనులు వేగంగా చేయలేకపోయామని అన్నారు. గోబెల్స్ ప్రచారాలకు చంద్రబాబు తమ్ముడి వరుస అని జగన్ ఎద్దేవా చేశారు. అబద్ధాలను మ్యానుఫ్యాక్చర్ చేయడంలో దిట్ట అని అన్నారు. వాటిని అమ్ముకోగలిగే కెపాసిటీ ఈ భూమ్మీద కేవలం ఒక్క చంద్రబాబుకే ఉందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ఎక్కడ ఏ విపత్తు జరిగినా జగన్ వల్లనే అని చంద్రబాబు అంటున్నారని విమర్శించారు. "చంద్రబాబూ ఇకనైనా జగన్నామం ఆపు మీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 4 నెలలు అయింది. మంచి చేయాల్సిన దాని గురించి ఆలోచించి నిజాయితీగా పాలన చేయడం నేర్చుకోవాలి" అని చంద్రబాబుకి జగన్ హితవు పలికారు. ఈ సమయంలో తన ప్రభుత్వం ఉండి ఉంటే రైతులకు పెట్టుబడి సాయం అంది ఉండేది కాదని అన్నారు. సీజన్ ప్రారంభంతోనే సాయం చేసి ఉండేవాళ్లమని.. గతంలో పంట నష్టం జరిగితే హెక్టార్‌కు రూ.17 వేలు ఇచ్చామని జగన్ గుర్తు చేశారు.

# నిమజ్జనానికి నిబంధనలు తప్పనిసరి

తెలిపారు. అదే సమయంలో మిలాద్ ఉన్ నబీ కార్యక్రమం ఉన్నందున మతపెద్దలతో సమన్వయం చేస్తున్నామని అన్నారు. ఈ నెల 17న పబ్లిక్ గార్డెన్‌లో ప్రజాపాలన దినోత్సవ కార్యక్రమం, పెరేడ్ గ్రౌండ్‌లో మరో కార్యక్రమం ఉందని సీపీ ప్రకటించారు. నిమజ్జనం చూసేందుకు వచ్చే భక్తులు నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని సూచించారు.

**ఈ రూల్స్ తప్పనిసరి:** ఒక విగ్రహానికి ఒక వాహనం మాత్రమే అనుమతి.. విగ్రహాన్ని తీసుకెళ్లే వాహనంపై లౌడ్ స్పీకర్‌ను ఏర్పాటుచేయరాదు. నిమజ్జనం రోజు వాహనాలపై డీజేతో కూడిన మ్యూజికల్ సిస్టమ్‌కు అనుమతి లేదు. రంగులు చల్లుకునేందుకు కాన్ఫెట్టి తుపాకుల వాడకం నిషేధం. విగ్రహాన్ని తీసుకెళ్లే వాహనంలో మద్యం లేదా ఇతర మత్తు పదార్థాలు సేవించిన వ్యక్తులకు అనుమతి ఉండదు. రోడ్డుపై వాహనం వెళ్లేటప్పుడు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించరాదు. విగ్రహాన్ని తీసుకెళ్లే వాహనం ఇతర వాహనాలకు, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించేలా ఏదైనా ప్రార్థనా స్థలం దగ్గర లేదా మార్గంలో నిలపరాదు. అప్పటి పరిస్థితులను బట్టి పోలీసులు ఇచ్చే ఆదేశాల మేరకు వాహనాల కదలికలు ఆధారపడి ఉంటాయి. ఊరేగింపులో కర్రలు / కత్తులు, కాల్పులు ఆయుధాలు, మండే పదార్థాలు లేదా ఇతర ఆయుధాలను వెంట తీసుకురాకూడదు. జెండాలు లేదా అలంకరణ కోసం ఉపయోగించే కర్రలు 2 అడుగుల కంటే ఎక్కువ పొడవు ఉండరాదు. వెర్మిలియన్, కుంకుమ లేదా గులాల్‌లను రోడ్డుపై వెళ్లేవారిపై చల్లరాదు. ఊరేగింపులో ఎలాంటి రాజకీయ/ రెచ్చగొట్టే ప్రసంగాలు/ నినాదాలు లేదా రెచ్చగొట్టే సంకేతాలు లేదా బ్యానర్లు ఉపయోగించరాదు. ఏ వర్గానికి చెందిన వారి మనోభావాలను దెబ్బతీసే ఇతర రెచ్చగొట్టే చర్యలకు పాల్పడరాదు. ఊరేగింపు సమయంలో బాణాసంచాపై పూర్తి నిషేధం ఉంటుందని, పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు ఇచ్చే సూచనలను పాటించాలని స్పష్టంగా పేర్కొన్నారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఉంటే 100కి డయల్ చేసి సమాచారం ఇవ్వాలని మార్గదర్శకాల్లో పోలీసులు తెలిపారు.

# ట్రాఫిక్ వాలంటీర్లుగా ట్రాన్స్‌జెండర్లు

యాచించటమే తమ వృత్తి అన్నట్టుగా మారిపోయిన ట్రాన్స్ జెండర్లకు ఓ మార్గం చూపే దిశగా కీలక డెసిషన్ తీసుకున్నారు. తెలంగాణలోని నిరుద్యోగులకు ఉపాధి కల్పించటం ప్రాధాన్యతగా పెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వంతో ట్రాన్స్ జెండర్లకు కూడా ఉపాధి అవకాశాలు కల్పించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ఇందులో భాగంగానే హైదరాబాద్‌లో ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు ట్రాన్స్ జెండర్‌లను వాలంటీర్స్‌గా ఉపయోగించుకునే అంశాన్ని పరిశీలించాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. హెూంగార్డ్స్ తరహాలో ట్రాన్స్ జెండర్లకు కూడా ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు ఆసక్తి ఉన్నవారి వివరాలను సేకరించాలని అధికారులకు సూచించారు. ఇప్పటికే నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం పలు ఉద్యోగ నోటిఫికేషన్లు వేసిన విషయం తెలిసిందే. మరోవైపు రాష్ట్రంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు విదేశాల నుంచి పెద్ద పెద్ద కంపెనీలను ఆహ్వానించారు కూడా. కాగా ప్రస్తుతం ట్రాన్స్ జెండర్లు కూడా చదువుకుంటూ రకరకాల ఉద్యోగాలు చేస్తూ గౌరవంగా జీవిస్తున్నారు. కానీ చాలా మంది ఇప్పటికీ దుకాణాలలో, జంక్షన్ల దగ్గర, రైళ్లు, బస్సుల్లో ఇలా ఎక్కడపడితే అక్కడ బిక్షాటన చేస్తూ ప్రజలను ఇబ్బంది పెడుతుండటం గమనార్హం. అయితే జీవితంలో గౌరవంగా బతకాలని భావించే చాలా మంది ట్రాన్స్ జెండర్లకు మాత్రం సమాజంలో ఉపాధి అవకాశాలు దొరక్క ఇబ్బందులు పడుతున్నారు. చాలా మంది వారిని పనుల్లో పెట్టుకునేందుకు నిరాకరిస్తుండటం శోచనీయం. వీటన్నింటినీ పరిగణలోకి తీసుకుని సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం గనక వర్కవుట్ అయితే జంక్షన్లలో డబ్బుల కోసం వాహనదారుల దగ్గర చేయి చాచిన ఆ ట్రాన్స్ జెండర్లు రేపు ట్రాఫిక్‌ను నియంత్రించే అవకాశాలున్నాయి. మరోవైపు జీహెచ్ఎంసీ పరిధిలో రహదారులు, ఫుట్‌పాత్‌ల అభివృద్ధితో పాటు పారిశుద్ధ్యం, ఇతర పనుల్లోని పురోగతిపై కూడా సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించవద్దని కీలక ఆదేశాలు జారీ చేశారు. ఎట్టి పరిస్థితుల్లో గడువులోగా పనులు పూర్తి చేయాల్సిందేనని రేవంత్ రెడ్డి ఆదేశించారు. పనులు సరిగ్గా చేయని కాంట్రాక్టర్లకు సంబంధించి పూర్తిస్థాయి నివేదికను 15 రోజుల్లోగా అందించాలని సూచించారు. అంతేకాకుండా.. తప్పుడు రిపోర్టులు ఇచ్చే అధికారులపైన కూడా చర్యలు ఉంటాయని.. అటు యంత్రాంగానికి కూడా రేవంత్ రెడ్డి హెచ్చరికలు జారీ చేశారు.శుక్రవారం (సెప్టెంబర్ 13న) రోజున సచివాలయంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌పై ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనం ఏర్పాట్లను

# పరిశీలించిన అదనపు కలెక్టర్

**పెద్దపల్లి** జిల్లాలో వైభవోపేతంగా గణేష్ నిమజ్జనం జరిపేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను చేసినట్లు అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ తెలిపారు. శుక్రవారం పెద్దపల్లి ఎల్లమ్మ చెరువు వద్ద గణేష్ నిమజ్జనానికి చేసిన ఏర్పాట్ల ను అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వినాయక నిమజ్జనానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా పూర్తి చేశామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు పోలీసులు అందించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు.గణేష్ నిమజ్జన పాయింట్ల వద్ద అవసరమైన మేరకు భారీ క్రేన్లు, లైటింగ్ ఏర్పాట్లు, సీసీటీవీ ఏర్పాట్లు చేశామని , గణేష్ నిమజ్జనం నేపథ్యంలో గజ ఈతగాళ్లు, మెడికల్ క్యాంపులు, ఫైర్ సర్వీస్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. అంతకుముందు అదనపు కలెక్టర్ మంథనిలోని నిమజ్జనం పాయింట్లను సందర్శించి వినాయక నిమజ్జనానికి చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనం ప్రశాంత

# వాతావరణంలో జరుపుకోవాలి

### - మండల ప్రత్యేక అధికారి దోమ ఆదిరెడ్డిల

**కమాన్ పూర్** ఈనెల 16న జరిగే గణేష్ నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మండల ప్రత్యేక అధికారి జిల్లా వ్యవసాయ అధికారి దోమ ఆదిరెడ్డి అన్నారు. శుక్రవారం కమాన్ పూర్ మండలంలోని గుండారం రిజర్వాయర్ లో ఈనెల 16న గణేష నిమజ్జనం చేసే ప్రదేశాన్ని మండల తహసిల్దార్ ఎం వాసంతి కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ ఎంపీడీవో జీ లలిత ఎంపీ ఓ కాట భాస్కర్ లతో కలిసి ప్రదేశాన్ని పరిశీలించారు. సింగరేణి వారు ఇచ్చే క్రేన్ ను ఏ ప్రదేశంలో నిలపాలో చూశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిమజ్జనం చేసే సమయంలో జాగ్రత్తలు వహించాలని గజ ఈతగాళ్లను మాత్రమే నిమజ్జనానికి సహకారాలు తీసుకోవాలని అన్నారు. వేరే వ్యక్తులను క్రేన్ పైకి ఎక్కించకూడదని అన్నారు. సుమారు 100 గణేష్ ల వరకు నిమజ్జనం జరుగుతుందని వివిధ శాఖల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కోరారు. పూర్తిస్థాయిలో ఏర్పాట్లు ఆదివారం సాయంత్రం వరకు చేయాలని గ్రామ కార్యదర్శి బచ్చల ప్రసాద్ మరియు గ్రామ కారోబార్ గ్రామ కారోబార్ భీమ రాజును కోరారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ ఆకుల ఓదెలు తాజా మాజీ ఉపసర్పంచ్ రాచకొండ చంద్రమౌళి తదితరులు ఉన్నారు.

## విద్య రంగానికి కొండేల మారుతి

# అందిస్తున్న సేవలు వెలకట్టలేనివి

**మంథని** మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల మండలి అధ్యక్షుడు కొండేల మారుతి విద్యారంగానికి అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జై కిషన్ ఓజా అన్నారు. శుక్రవారం మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో మంథని విద్యార్థి యువత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మంత్రపురి విద్యా శ్రేష్ఠ మహోత్సవం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జై కిషన్ ఓజా పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతి విద్యారంగానికి చేస్తున్న కృషిని ఇదేవిధంగా కొనసాగిస్తూ మంథని నియోజక వర్గం లోపల విద్యాసంస్థలను బలో పేతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమ వ్యవహర్త మంథని విద్యార్థి యువత అధ్యక్షుడు శ్రీ కొండల మారుతి మాట్లాడుతూ మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడంలో నాతోపాటు కృషి చేసిన పెద్దలందరికీ సభాముఖంగా ధన్యవాదాలు తెలుపుతున్నానని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని కళాశాలలో గల అధ్యాపకులు అందరినీ ప్రశంసా పత్రము, శాలువాలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల సీపీడీసీ సెక్రటరీ మాదాడి ప్రభాకర్ రెడ్డి, అతిథులుగా విచ్చేసిన రాధాకృష్ణయ్య ,నరసింహ చారి, ఐక్యుఏసి కోఆర్డినేటర్ కృష్ణ ,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ లక్ష్మీనారాయణ, చరిత్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ సతీష్, అధ్యాపకులు అమర్నాథ్, ముకుందము, మానస, రజిత, బోధ నేతర సిబ్బంది అశోక్, సుధాకర్, ముజాహిద్, రాజు, దుర్గారాజు ,సురేష్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో

# గణేశుని అన్నదాన కార్యక్రమం

### - పాల్గొన్న పట్టణ సిఐ వరగంటి రవి..

**జమ్మికుంట** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో జమ్మికుంట లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ప్రతి ఏటా అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి ని స్థాపించడం జరుగుతుంది

ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది ముఖ్య అతిథులుగా జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి, ఎస్సై ఆరోగ్యం, లు హాజరై స్థానిక ప్రజలకు భక్తులకు భోజనాలు వడ్డించడం జరిగింది ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పిటిసి ఆరుకాల వీరేశలింగం, రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు రాజమౌళి, రైస్ మిల్లు ఒ కాటన్ మిల్లు వ్యాపారస్తులు దిండిగాల మల్లయ్య. వోల్లాల మల్లన్న, అసోసియేషన్ మాజీ అధ్యక్షులు సుబ్బారావు, పాల్గొన్నారు. జమ్మికుంట లారీ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పొనగంటి మల్లయ్య, ప్రెసిడెంట్ రామస్వామి, జనరల్ సెక్రెటరీ రియాజ్, సెక్రెటరీ గుండారపు రాజేందర్, వైస్ ప్రెసిడెంట్ జంట్యాల రాజేందర్, కోశాధికారి అమృత కోటేశ్వర్, లారీ యజమానులు డ్రైవర్స్ స్థానిక ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# పల్లెను సందర్శించిన వైద్య బృందం

## పల్లెను పిడిస్తున్న క్యాన్సర్ భూతం కథనానికి స్పందన

- మరో నలుగురు అనుమానిత వ్యాధిగ్రస్తుల గుర్తింపు

**మన జీవనశైలి, అలవాట్లే ప్రధాన కారణం**

**సిరిసిల్ల (ప్రశ్న న్యూస్)** పల్లెను వణికిస్తున్న క్యాన్సర్ పై అంచనా వేసేందుకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వసంతరావు ఆదేశాల మేరకు వైద్య బృందం సందర్శించింది. 82 ఇండ్లలో ఉంటున్న 292 మందిని పరీక్షించడం జరిగిందన్నారు. నలుగురు అనుమానిత వ్యాధుగ్రస్తు మహిళలను గుర్తించి ప్రతి మంగళవారం నిర్వహించే ఆరోగ్య మహిళా కేంద్రానికి పంపించడం జరుగుతుందన్నారు.

అన్ని అంశాలపై సమీక్ష నిర్వహించి జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు నివేదిక ఇవ్వనున్నట్లు వైద్య బృందం తెలిపింది. ఈ బృందంలో ఎం ఎల్ హెచ్ పి లక్ష్మీ ప్రసన్న, ఏ ఎన్ ఎం స్వప్న దేవి, ఆశలు లత, సునీత సిబ్బంది ఉన్నారు.

**- ఆడబిడ్డల ఆరోగ్యమే లక్ష్యంగా ఆరోగ్య మహిళ కేంద్రాలు**

ఆరోగ్య మహిళ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కేంద్రాలు ఏర్పాటు చేసింది ప్రభుత్వం. కార్పొరేట్ ఆస్పత్రుల్లో చేసే అన్ని చికిత్సలు ఇక్కడ లభిస్తున్నాయి. ప్రతి మంగళవారం మహిళల కోసం ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఆరోగ్య మహిళ కార్యక్రమంలో మహిళలకు 8 రకాల సేవలు అందుతున్నాయి.

డయాబెటిస్, రక్తపోటు, రక్తహీనత, ఇతర సాధారణ పరీక్షలు నిర్వహిస్తారు. అలాగే, ఓరల్, సర్వైకల్, రొమ్ము క్యాన్సర్‌కు సంబంధించిన స్క్రీనింగ్ టెస్టులు కూడా చేస్తారు. థైరాయిడ్ టెస్ట్ కూడా చేస్తున్నారు. సూక్ష్మ పోషకాల లోపాలను గుర్తించి వాటిని తగిన మందులను అందజేస్తున్నారు. అయోడిన్ లోపం, ఫోలిక్ యాసిడ్, ఐరన్ లోపంతో బాధపడుతున్న వారికి తగిన మందులు అందజేస్తున్నారు. విటమిన్ బీ12, విటమిన్ డి పరీక్షలు కూడా చేస్తున్నారు. తగిన మెడిసిన్ కూడా అక్కడ అందజేస్తున్నారు. మూత్రకోశ సంబంధిత ఇన్ఫెక్షన్లు, పెల్విక్ ఇన్ఫ్లమేటరీ వ్యాధులకు సంబంధిచిన టెస్టులు, చికిత్స కూడా ఇక్కడే అందుబాటులో ఉంటుంది. నెలసరి సమస్యలపై పరీక్షలు చేసి వైద్యం అందిస్తారు.


ప్రజాప్రశ్న

పల్లెను పీడిస్తున్న క్యాన్సర్ భూతం





**- మన జీవనశైలి, అలవాట్లే ప్రధాన కారణం: వైద్య బృందం**

ప్రతి ఏటా 13,000 వేల కొత్తట క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయి. మరో 1.5 లక్షల మంది సమీక్షలకు వస్తున్నారు. ఎక్కువ శాతం ఓరల్ క్యాన్సర్లకు పొగాకు పదార్థాలే ప్రధాన కారణం. 60 శాతం క్యాన్సర్లు దాడి చేసేది మన అలవాట్లతోనే. అధికశాతం ఉప్పు, పదేపదే వేయించిన పదార్థాలు, జంక్ ఫుడ్ తీసుకోవడం, పొగ, మద్యం గుట్కా ఖైనీ, పాన్ మసాలా నమలడం లాంటి అలవాట్లకు దూరంగా ఉండాలి. బరువును నియంత్రణలో పెట్టుకోవాలి. పల్లె ప్రజలు మాంసానికి బదులు చికెన్, చేపలు, గుడ్లు తీసుకోవాలి. పండ్లు, ఆకుకూరలు, కూరగాయలు ఆహారంలో ఉండేలా చూసుకోవాలి నిత్యం ఒక గంట వ్యాయామానికి కేటాయించాలి. ఆకలి లేకపోవడం బరువు తగ్గడం, మూడు వారాలకు పైగా దగ్గు, మింగడంలో ఇబ్బంది మలం మూత్రంలో రక్తం, శరీరంపై గడ్డలు ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.

# శ్రీశైలం దేవస్థానానికి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లండన్ సర్టిఫికెట్






**శ్రీశైలం ( ప్రశ్న న్యూస్)** నంద్యాల జిల్లా శ్రీశైలం మల్లన్న దేవస్థానానికి మరో అరుదైన రికార్డ్ సొంతం చేసుకుంది శ్రీశైలం ఆలయం విస్తీర్ణం అలానే ఆలయంలోని నంది విగ్రహానికి ఆలయ నిర్వాహణకు ఇంగ్లాండ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు లండన్ సంస్థలో స్థానం సంపాదించుకుంది. ముఖ్యంగా పురాతన పరంగా ఆధ్యాత్మికంగా సాంస్కృతి సంప్రదాయాలు ఆధ్యాత్మిక సత్యం యొక్క అత్యున్నత భాండాగారంతో కూడిన విలువలు గల సజీవ స్వరూపంగా పౌరాణిక ప్రాముఖ్యత కలిగి ఉన్నందుకు ఇంగ్లాండ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ లో శ్రీశైల ఆలయం నమోదు కాబడింది. దీనితో శ్రీశైలం దేవస్థానానికి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు ధ్రువీకరణ పత్రం వరించింది ఈధ్రువీకరణ పత్రాన్ని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి,ఆలయ ఈవో పెద్దిరాజుకు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ జాయింట్ సెక్రెటరీ ఉల్లాజీ ఎలియజర్ అందజేశారు. ధ్రువీకరణ పత్రం అందజేతలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీశైలం భూమండలానికి నాభిస్తానని శ్రీశైల పుట్టడం పైగా నియోజకవర్గ ఎమ్మెల్యేగా ప్రజలకు సేవ అందించడం ఎంతు అదృష్టమని అన్నారు. శ్రీశైల ఆలయానికి లండన్ వారిచే వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులు ధ్రువీకరణ పత్రం రావడం తనకు చాలా సంతోషంగా ఉందని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తెలిపారు. అయితే గతంలోనూ దేవస్థానంలో 7 విభాగాలకు ఐ.ఎస్.ఓ ద్వారా ధ్రువీకరణ పత్రలను అందుకున్న శ్రీశైలం మల్లన్న ఆలయం సొంతం చేసుకుంది.

# ధర్మవరం రాంపురం ఇసుక క్వారీలో అక్రమాలపర్వం

- పది రోజుల నుండి లోడింగ్ కోసం వచ్చిన లారీ డ్రైవర్లను పట్టించుకోని రేసింగ్ కాంట్రాక్టర్
- అధిక డబ్బులు ఇస్తేనే ఇసుక లోడింగ్ లేకుంటే లేదు
- 1500కు బదులు 6000 చెల్లిస్తేనే లోడ్ చేస్తామంటూ యజమాన్యం దౌర్జన్యం
- ములుగు జిల్లాలో ఓ మంత్రి కుమారుడి కనుసైగల్లో ఇసుక మాఫియా
- ఇసుక మాఫియా అవినీతి అక్రమాలపై చర్యలు మరచిన టీఎస్ఎండిసి అధికారులు





వాజేడు (ప్రశ్న న్యూస్) వాజేడు మండలంలోని ధర్మవరం రాంపురం ఇసుక క్వారీలలో అక్రమాలు టిఎస్ఎండిసి పిఓ ఇసుక లోడింగ్ కి1500 లేచెల్లించాలి అంటే రాంపురం క్వారీలా అందుకు విరుద్ధంగా 6000 చెల్లిస్తేనే లోడ్ చేస్తానంటూ బిస్మించుకు కూర్చున్న రేసింగ్ కాంట్రాక్టర్లు దానితో బహిరంగంగానే అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారు నా రూపంలో వినిపిస్తున్నాయి. వీళ్ళ అవినీతి అక్రమాలను బయటపెడుతున్నారని రిపోర్టర్లను క్వారీ చుట్టుపక్కలకు రానీయకుండా చంపేస్తామంటూ బెదిరింపులకు పాల్పడుతున్న క్వారీ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. రాజుగారి రాంపురం ఇసుక క్వారీలో గత 15 రోజుల నుండి డీడీలు తీసుకొని లోడింగ్ కోసం వచ్చిన లారీ డ్రైవర్లు భార్య పిల్లలను వదిలేసి రోడ్డుమీద దిక్కులేని పక్షుల్లాగా కాలం వెళ్లదీస్తుంటే రాంపురం ఇసుక క్వారీ యాజమాన్యం మాత్రం ఓ మంత్రి కుమారుడి అండదండలతో ములుగు జిల్లాలోని మా రూటే సపరేటు అంటూ మేము చెప్పిందే వేదం మా మాటే వినాలి లేకుంటే మీరేం చేస్తారో చేసుకోండి అంటూ లారీ డ్రైవర్లను 15 రోజుల నుండి ముప్పు తిప్పలు పెడుతూ లోడింగ్ చేయకుండా అష్ట కష్టాలు పెడుతుండడంతో ఆగ్రహించిన లారీ డ్రైవర్లు క్వారీ దగ్గర నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా లారీ డ్రైవర్లు లోడింగ్ 1500 చెల్లిస్తాము పై అధికారులు చెప్పిన మాట ప్రకారం మాకు లోడింగ్ చేయండి అంటూ ఆవేదన చెందారు. అందుకు విరుద్ధంగా క్వారీ యాజమాన్యం 1500 కాదు 4500 నుండి 6000 రూపాయలు ఇస్తేనే లారీలు లోడింగ్ చేస్తాము లేకపోతే మీ దిక్కున చోట చెప్పుకోండి అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని లారీ డ్రైవర్లు ఆవేదన చెందుతున్నారు. ఒకప్పటి రాజుల కాలం అనుకుంటున్నారా లేక ఒక రాజ్యానికి రాజు అనుకుంటున్నాడో ఏమోగానీ రాజు గారి క్వారీ అంటేనే ప్రజలు రిపోర్టర్స్ లారీ డ్రైవర్లు బిక్కుబిక్కుమంటూ కాలం వెల్లదీయాల్సిన రోజులు దాపురించాయని రాంపురం క్వారీ విషయాలు తెలిసినవారు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా రాంపురం ఇసుక క్వారీపై ఉన్నత అధికారులు రెవిన్యూ టిఎస్ఎండిసి పర్యావరణం శాఖల అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేకపోతున్నారు ఎవరికీ అంత పట్టకపోవడం జిల్లాలో చర్చనీయాంశమవుతోంది. ఇకనైనా సంబంధిత అధికారులు త్వరితగతిన చర్యలు తీసుకొని రాంపురం ఇసుక క్వారీని చట్టానికి విరుద్ధంగా చేసిన ఇసుక డంపులని సీజ్ చేయాలని పలువురు కోరుతున్నారు

# పోర్ట్ బ్లెయిర్ ఇక శ్రీవిజయపురం

- పేరు మారుస్తూ కేంద్రం నిర్ణయం
- ఎక్స్ వేదికగా వెల్లడించిన హోంమంత్రి అమిత్ షా



**న్యూఢిల్లీ ( ప్రశ్న న్యూస్):** అండమాన్ నికోబార్ దీవుల రాజధాని పోర్ట్ బ్లెయిర్ పేరును కేంద్ర ప్రభుత్వం మార్చింది. ఇకపై దానిని శ్రీ విజయపురంగా వ్యవహరించాలని నిర్ణయించింది. వలసవాద ఆనవాళ్ల నుంచి బయటపడేందుకు ఈ పేరును మార్చినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. వలసవాద గుర్తుల నుంచి దేశానికి విముక్తి కల్పించాలన్న ప్రధాని మోదీ ఆశయాలకు అనుగుణంగా పోర్ట్ బ్లెయిర్ పేరును శ్రీ విజయపురంగా మార్చాలని నిర్ణయించాం. మునుపటి పేరు వలసవాద వారసత్వాన్ని సూచిస్తోంది. శ్రీ విజయపురం అనేది భారత స్వాతంత్య్ర పోరాటంలో సాధించిన విజయానికి ప్రతీక. నాటి పోరాటంలో అండమాన్ నికోబార్ పాత్ర ఎంతో ప్రత్యేకంఅని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. చరిత్రతో పాటు స్వాతంత్య్ర పోరాటంలోనూ అండమాన్ నికోబార్ దీవులది కీలక పాత్ర అని అమిత్ షా పేర్కొన్నారు. చోళ సామ్రాజ్యంలో నౌకదళ స్థావరంగా ఉన్న ఈ భూభాగం.. ప్రస్తుతం మన దేశ వ్యూహాత్మక, అభివృద్ధి ఆశయాలకు కీలక కేంద్రంగా పని చేస్తోందన్నారు. మన జాతీయ పతాకాన్ని మొట్టమొదటిసారిగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఇక్కడే ఎగరవేశారని గుర్తుచేశారు. వీర్ సావర్కర్‌తో పాటు అనేకమంది స్వాతంత్య్ర సమరయోధులను బంధించిన సెల్యూలర్ జైలు కూడా ఇక్కడే ఉందన్నారు.

# అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శంకర్ పై బదిలీ వేటు

- ఇంజనీర్ ఇన్ చీఫ్ ఆదేశాలను బేఖాతర్.
- జాయినింగ్ రిపోర్టును తిరస్కరించిన జోనల్ కమిషనర్.
- గణేష్ నిమజ్జనం తరువాత ఆమోదిస్తమని వెల్లడి.
- ఇతనిపై గతంలోనూ డీసిల్టింగ్ కేసులో అవినీతి ఆరోపణలు.




**కూకట్ పల్లి(ప్రశ్న న్యూస్)** జిహెచ్ఎంసిలో ఏళ్ళ తరబడి ఒకే చోట ఉద్యోగం చేస్తున్న అధికారులను బదిలీ చేస్తూ కమిషనర్ ఆమ్రపాలి ఉత్తర్వులు జారీచేశారు. ఇందులో భాగంగా ఫలక్నుమా లోని ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.శంకర్ పై బదిలివేటు పడింది. ఇతని పై గతంలోనూ ఎన్నో అవినీతి ఆరోపణలు ఉన్నాయి. బి.శంకర్ గతంలో జూబ్లీ హిల్స్ సర్కిల్ లో ఏఈ పనిచేస్తున్నప్పుడు 2014 నాల పూడిక తీతల్లో అవకతవకలు పాల్పడి, జైలుకు కూడా వెళ్లిన సందర్భాలు ఉన్నాయి . అయినా అతని తీరు మార్చుకోకుండా ఫలక్నుమ విభాగంలో కూడా అవినీతికి పాల్పడడంతో జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కూకట్పల్లి కి బదిలీ చేస్తూ, వినాయక నిమజ్జనం తరువాత విధులలో జాయిన్ కావాలని ఇంజనీర్ ఇన్ చీఫ్ 31.08.24 నాడు ఆదేశాలను జారి చేయగా, అట్టి ఆదేశాలను బేఖాతరు చేస్తూ బి.శంకర్ 03.09.24 నాడు కూకట్పల్లి జోనల్ కమిషనర్ కి జాయినింగ్ రిపోర్ట్ ఇవ్వగా, అతని జాయినింగ్ రిపోర్ట్ ని తిరస్కరించారు. జిహెచ్ఎంసి లో ఉన్న పెద్ద నియోజకవర్గాలలో కూకట్పల్లి నియోజక వర్గం ఒకటి. దీనికి రాష్ట్రంలోనే ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది. ఇలాంటి నియోజకవర్గంలో ఇటువంటి అధికారికి బాధ్యతలు ఇవ్వడంపై సర్వత్ర చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా నియోజకవర్గ ప్రజలు ఆశిస్తున్నారు.

# తెలుగు ప్రజలకు ప్రధాని చవితి కానుక

- 16న రెండు కొత్త వందే భారత్ రైళ్లకు జెండా - కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్):** తెలుగు ప్రజలకు ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కానుక అందించారు. ఈ నెల 16న ప్రధాని మోదీ తెలుగు రాష్ట్రాల్లో 2 కొత్త వందే భారత్ రైళ్లను ప్రారంభించనున్నారు. నాగ్‌పూర్ - హైదరాబాద్, దుర్గ్ - విశాఖపట్టణం మధ్య రెండు వందే భారత్ రైళ్లు పరుగులు పెట్టనున్నాయి. దిల్లీ తర్వాత హైదరాబాద్ నుంచే అత్యధికంగా వందేభారత్ రైళ్ల అనుసంధానత కలిగిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. వయోవృద్ధుల సంక్షేమానికి ప్రధాని మోదీ ఆపన్న హస్తం అందించారని కేంద్రమంత్రి తెలిపారు. 70ఏళ్లు దాటిన వారందరికీ రూ.5లక్షల వరకు ఆరోగ్య బీమా కల్పించారు. పేద, ధనిక తేడా లేకుండా 6 కోట్ల మంది వయోవృద్ధులకు లబ్ధి చేకూరనుంది. వచ్చే రెండేళ్లలో ఈ పథకంపై రూ.3,437 కోట్లను కేంద్రం ఖర్చు చేయనుంది. తెలంగాణ నుంచి అదనంగా మరో 10 లక్షల మంది సీనియర్ సిటిజన్లకు లబ్ధి జరగనుంది. 70 ఏళ్లు దాటిన వయో వృద్ధులందరికీ.. ఈ పథకం కోసం ప్రత్యేక గుర్తింపు కార్డులు ఇవ్వనున్నట్లు కేంద్రం ప్రకటించింది. ఇప్పటికే ఆయుష్మాన్ పరిధిలో ఉన్న కుటుంబాల్లోని 70 ఏళు దాటిన వయోవృద్ధులకు అదనంగా ఏడాదికి రూ.5లక్షల టాప్-అప్ కవర్ ఇవ్వనుంది. కేంద్రం నిర్ణయంతో.. వయోవృద్ధుల్లో హర్షం నెలకొంది. వయోవృద్ధులపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్న ప్రధాని మోదీకి కృతజ్ఞతలని కిషన్‌రెడ్డి తెలిపారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588